ఈనాడు
పల్నాడు
సోమవారం సెప్టెంబరు 30, 2024

సైన్యంలో చేరలేదన్న నిరాశ..

ఐఏఎస్‌గా నడిపించింది

జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే

ఈనాడు డిజిటల్, నరసరావుపేట



చిన్నప్పుడు బాబాయ్ ధరించిన ఖాకీ దుస్తులు చూసి ప్రేరణ పొందా. ఇంటర్మీడియట్‌కు వచ్చే సరికి ఆర్మీ వైపు వెళ్లాలనుకున్నా.. అయితే దానికి సంబంధించి పరీక్షల్లో అర్హత సాధించలేకపోయా.. ప్రజాసేవ చేయాలంటే మరో రంగం కూడా ఉందని తెలుసుకున్నా.. సివిల్స్ పరీక్షలు రాసి ఐఏఎస్ అయ్యానని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే ‘ఈనాడు’తో చెప్పారు. సాధారణంగా సివిల్స్‌లో రాణించలేక చిన్న చిన్న ఉద్యోగాలతో సరిపుచ్చుకొనేవారిని చూస్తుంటాం.. కానీ సూరజ్ మాత్రం ప్రజాసేవే లక్ష్యంగా అడుగులు వేసి అఖిల భారత స్థాయి అధికారి అయ్యారు. బీటెక్ మూడో సంవత్సరంలో ఉండగానే లక్ష్యం ఎంచుకొని, ఆ దిశగా ఐఏఎస్ సాధన గురించి వివరాలు ఆయన మాటల్లోనే తెలుసుకుందాం..

నాలుగో ప్రయత్నంలో విజయం : నాన్న బ్యాంకు ఉద్యోగి. అమ్మ గృహిణి. మాది మహారాష్ట్ర నాసిక్ ప్రాంతం. అక్కడే విద్యాభ్యాసం పూర్తయింది. మేము ఇద్దరం అన్నదమ్ములం. అన్నయ్య రైతు. నాకు చిన్నప్పుడు ఆర్మీవైపు వెళ్లాలని ఉండేది. ఇంజినీరింగ్ పూర్తిచేశా. బీటెక్ మూడో సంవత్సరంలో ఉండగా సివిల్స్ రాయాలని లక్ష్యం పెట్టుకున్నా. అంతకు ముందు ఇంటర్ పూర్తయ్యాక ఆర్మీ వైపు ప్రయత్నాలు చేశా. ఎన్డీఏ పరీక్ష రాశాను. తర్వాత ఎస్ఎస్‌సీ (షార్ట్ సర్వీస్ కమిషన్)లో రెండు దశలుంటాయి. అందులో మొదటి దశ దాటాను. రెండో దశలో అర్హత సాధించలేకపోయా. సమయం వృథా చేసుకోకుండా ఆ తర్వాత బీటెక్‌లో చేరా. మా బాబాయ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్. ఆయన ప్రోత్సాహంతో సివిల్స్ వైపు వచ్చా. మొత్తం నాలుగుసార్లు సివిల్స్ రాశా. నాలుగో ప్రయత్నంలో విజయం సాధించా. మొదటి రెండుసార్లు ప్రిలిమ్స్‌కే పరిమితమయ్యా. మూడోసారి మెయిన్స్ వరకూ వచ్చాను. కొంత నమ్మకం ఏర్పడింది. అప్పటికీ మా బాబాయ్ నన్ను ఈసారి ఎలాగైనా సాధిస్తావ్ అని ప్రోత్సహించడంతో నాలుగోసారి విజయం సాధించా. 2018వ బ్యాచ్. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ నా ఆప్షనల్ సబ్జెక్టు.

స్నేహితులు.. అమ్మానాన్నలతో మాట్లాడాలి

పరీక్షల్లో ఫెయిలైనా.. బాధపడుతూ నెగెటివ్‌గా ఆలోచిస్తూ కూర్చుంటే ఏం సాధించలేం. కొన్నిసార్లు అనుకున్న ఫలితాలు రానప్పుడు డిప్రెషన్‌లోకి వెళ్లిపోతుంటారు. అలాంటప్పుడు మనకు బాగా నచ్చిన స్నేహితులతో మాట్లాడాలి. అమ్మానాన్నలతో బాధ పంచుకోవాలి. అప్పుడే తర్వాత అడుగు వేయగలం. నేను మొదటి రెండుసార్లు ప్రిలిమ్స్ కూడా గట్టెక్కలేకపోయా. అయినంత మాత్రాన వెనకడుగు వేయలేదు. సివిల్స్ అనే కాకుండా ఏ రంగంలోనైనా ఇదే సూత్రం వర్తిస్తుంది. నేటి యువతకు సహనం, ఓపిక ఎక్కువగా ఉండటం లేదు. ఫలానా హీరోను చూసి సినిమాల్లోకి వెళ్లాలనో.. వ్యాపారవేత్తను చూసి వ్యాపారం చేయాలనో నిర్ణయాలు తీసుకుని తప్పటడుగులు వేస్తుంటారు. మనకు నచ్చిన రంగాన్ని ఎంపిక చేసుకుని అందులో కష్టమైనా ఎదురుచూసి విజయం సాధించాలి. మన సామర్థ్యాలు గుర్తించి ముందడుగు వేయాలి.

ఒత్తిడి నుంచి బయటపడటానికి క్రీడలు దోహదం

ఐఏఎస్ శిక్షణలో భాగంగా మొదట ప్రకాశం జిల్లాలో ఏడాది పాటు పనిచేశా. తర్వాత టెక్కలి సబ్ కలెక్టర్‌గా మొదటి పోస్టింగ్ వచ్చింది. ఆ తర్వాత పశ్చిమ గోదావరి జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహించా. అక్కడ నుంచి రంపచోడవరం ఐటీడీఏ పీవోగా వెళ్లాను. నాకు క్రీడలంటే బాగా ఇష్టం. క్రికెట్ బాగా ఆడతా. తర్వాత బ్యాడ్మింటన్ ఇష్టం. స్కూల్‌లో ఫుట్‌బాల్ ప్లేయర్‌ని. పని ఒత్తిడి నుంచి బయటపడడానికి క్రీడల్లే ఎంపిక చేసుకుంటా. ఇప్పుడు కూడా ఖాళీ సమయం దొరికితే ఈత కొట్టడం, బ్యాడ్మింటన్ ఆడడానికి వెళతా. పని ఒత్తిడిలో ఉన్నా ఉదయం కానీ, సాయంత్రం కానీ ఆటలకు కొంత సమయం కేటాయిస్తా. రంపచోడవరంలో పని చేసేటప్పుడు అక్కడ తెలుగు తప్పించి వేరే భాష మాట్లాడరు. అక్కడ రెండేళ్ల పని చేయడంతో తెలుగు సులువుగా మాట్లాడగలుతున్నా.

కొండవీడు కోట నచ్చింది

జిల్లాలో కొండవీడుకోట బాగా నచ్చింది. పైకి వెళ్లడానికి ఘాట్ రోడ్డు బాగా నిర్మించారు. అయితే కోటపై ఉండడానికి పూర్తిస్థాయి వసతులు లేవు. పర్యాటకంగా బాగా అభివృద్ధి చేయాల్సిన ప్రదేశం. ఎవరైనా పర్యాటకులు వస్తే రెండ్రోజులు ఉండేలా వసతులు ఉంటే బాగుంటుంది. ఈ విషయమై డీఎఫ్‌వోతో మాట్లాడాను. ఇక్కడ ఉన్న కాలంలో అలాంటి ఏర్పాట్లు పూర్తి చేయడానికి ప్రయత్నిస్తా. జిల్లాలో భూ సమస్యలు, రేషన్ బియ్యం పక్కదారి పట్టడం వంటివి ప్రధాన సమస్యలుగా నా దృష్టికి వచ్చాయి.

పులిచింతల నుంచి 36,950 క్యూసెక్కులు విడుదల

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టు నుంచి ఆదివారం రాత్రి 8గంటలకు ఒక రేడియల్ గేటు తెరచి దిగువకు 20,950 క్యూసెక్కులు, విద్యుత్తు ఉత్పత్తికి 16,000 క్యూసెక్కులు కలిపి మొత్తం 36,950 క్యూసెక్కులు ప్రకాశం బ్యారేజికి వెళ్తోందని ఏఈఈ రాజు తెలిపారు. ఎగువ నాగార్జునసాగర్ పరివాహక ప్రాంతం నుంచి 31,251 క్యూసెక్కులు వచ్చి చేరిందన్నారు.

వైకాపా వారికే రాయితీ పరికరాలు

రైతు బృందాల పేరుతో కట్టబెట్టిన నాటి సర్కారు

పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం చెంఘిజ్‌ఖాన్‌పేటలో వెన్నముద్ద గోపాలస్వామి రైతు బృందానికి సీహెచ్‌సీ కింద ట్రాక్టరు, ఇతర వ్యవసాయ పరికరాలిచ్చారు. వీటిని కేవలం ఈ బృంద సభ్యులే సొంతానికి వాడుకుంటున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన అద్దెకు ఇతరులెవ్వరికీ ఇవ్వడం లేదు.

బాపట్ల మండలం ముత్తాయపాలెంలో పృథ్వీ రైతుమిత్ర గ్రూపు సభ్యులకు రాయితీపై వ్యవసాయ పరికరాలిచ్చారు. వీరందరూ వైకాపావారే. ఇతర రైతులకిచ్చింది చాలా తక్కువ. దీంతో ప్రభుత్వ రాయితీ అన్నదాతలకు అక్కరకు రాకుండాపోయింది.

ఈనాడు, అమరావతి

సాగును లాభసాటిగా మార్చే లక్ష్యంతో.. కూలీల ఖర్చు తగ్గించి, సమయం, సొమ్ము ఆదా చేసేలా వ్యవసాయ యాంత్రీకరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇస్తున్నాయి. రైతులకు రాయితీపై వివిధ పరికరాలిచ్చి ప్రోత్సహిస్తున్నాయి. గత ఐదేళ్ల జగన్ పాలనలో ఈ పథకం కేవలం వైకాపా కార్యకర్తలకే పరిమితమైంది. తొలుత రాయితీపై పరికరాలివ్వని నాటి ప్రభుత్వం.. చివరి రెండేళ్లలో కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ల పేరుతో రైతు భరోసా కేంద్రానికి ఒక యూనిట్ మంజూరు చేసింది. అప్పటి ఎమ్మెల్యేలు చెప్పిన వైకాపా నేతలు, కార్యకర్తలే రైతు బృందాల్లో చేరి ఆ పరికరాలు పొందారు.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో 862 రైతుభరోసా కేంద్రాలున్నాయి. వీటి పరిధిలో ఒక్కో కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఐదుగురు రైతులను ఒక బృందంగా ఏర్పాటు చేసి రూ.15 లక్షల విలువైన పరికరాలిచ్చారు. ఇందులో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నుంచి 50 శాతం రుణం తీసుకోవాలని తప్పనిసరి చేశారు. మిగిలింది రైతు చెల్లిస్తే ఆయా కంపెనీలు పరికరాలు సరఫరా చేస్తాయి. ఇవి చేతికందాక రైతు ఖాతాకు మొత్తం యూనిట్ వ్యయంలో 40 శాతం సొమ్మును ప్రభుత్వం జమ చేస్తుంది. ఈ పరికరాలను రైతులు బృందంగా వాడుకుని, తోటివారికి వ్యవసాయశాఖ నిర్దేశించిన అద్దెకివ్వాలి. ఇందుకు విరుద్ధంగా బృందాల్లోని వారే వ్యక్తిగతంగా వాడుకున్నారు. దీంతో ప్రభుత్వం ఇచ్చిన రాయితీ కొందరు వైకాపా నేతలు, కార్యకర్తలకే పరిమితమైంది. మిగిలిన రైతులకు అద్దెకివ్వలేదు. దీంతో చిన్నసన్నకారు రైతులు మార్కెట్ ధర చెల్లించి పరికరాలను కొనుగోలు చేసుకోవాల్సి వచ్చింది. కొనలేనివారు అధిక అద్దెకు వినియోగించుకున్నారు. వరి విస్తారంగా పండించే ప్రాంతాల్లో క్లస్టర్లకు రాయితీపై ఇచ్చిన కంబైన్డ్ హార్వెస్టర్లు కూడా వ్యక్తిగతంగానే వాడుకున్నారు.

నెరవేరని యాంత్రీకరణ లక్ష్యం

గత వైకాపా సర్కారు తీరు కారణంగా వ్యవసాయంలో యాంత్రీకరణ అన్నది అందరికీ అందలేదు. అర్హులను కాకుండా నాటి వైకాపా ఎమ్మెల్యేలకు నచ్చినవారిని ఎంపిక చేసి పరికరాలిచ్చారు. అంతేకాదు నాటి జగన్ సర్కారు యాంత్రీకరణకు నామమాత్రంగానే నిధులు కేటాయించింది. కేంద్రం నుంచి వచ్చే నిధులకు సకాలంలో మ్యాచింగ్ గ్రాంటు విడుదల చేయకపోవడంతో పూర్తిస్థాయిలో ఉపయోగించుకోలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం రైతులకు వ్యక్తిగతంగా రాయితీపై పరికరాలిచ్చి ఆదుకోవాలని కర్షకులు కోరుతున్నారు.

ఉత్సాహంగా 5కే నడక

WORLD HEART

ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా నరసరావుపేటలో ఆదివారం 5 కిలోమీటర్ల నడక ర్యాలీ నిర్వహించారు. స్థానిక కోడెల శివప్రసాద్ స్టేడియంలో ప్రారంభమై బరంపేట, పల్నాడు బస్టాండ్, మల్లమ్మ సెంటర్, కోట సెంటర్ నుంచి చివరకు స్టేడియంలో ముగిసింది. ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు జెండా ఊపి ప్రారంభించారు. మాజీఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కార్డియాలజిస్టు శ్రీనివాస్‌రెడ్డి, వైద్యులు, డీఎస్పీ నాగేశ్వరరావు పాల్గొన్నారు. - **నరసరావుపేట, న్యూస్‌టుడే**

సాగర్ నీటిమట్టం.. 588.90 అడుగులు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం ఆదివారం సాయంత్రం 7 గంటలకు 588.90 అడుగులకు చేరింది. ఇది 308.7614 టీఎంసీలకు సమానంగా ఉంది. శ్రీశైలం నుంచి సాగర్‌కు 43,470 క్యూసెక్కుల నీరు వస్తోంది. సాగర్ జలాశయం నుంచి కుడి కాలువకు 6041, ఎడమ కాలువకు 5438, సాగర్ ప్రధాన జలవిద్యుత్తు కేంద్రానికి 29,191, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 2400, లోలెవల్ కెనాల్‌కు 400 క్యూసెక్కుల నీటిని అధికారులు వదులుతున్నారు. జలాశయం నుంచి మొత్తం 43470 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

పరిశుభ్రతపై దృష్టి సారించిన మంత్రి లోకేశ్

మంగళగిరి, న్యూస్‌టుడే : గుంటూరు జిల్లా మంగళగిరిలోని పరిశుభ్రతతో పాటు పచ్చదనాన్ని పెంపొందించేందుకు మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఐదు గడ్డి తొలగింపు యంత్రాలను ఆయన సొంత నిధులతో కొనుగోలు చేసి వాటి ద్వారా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని చర్యలు చేపట్టారు. వీటిని వినియోగించి పిచ్చిమొక్కలు, గడ్డి తొలగించేందుకు యువకులను ఎంపిక చేసి వారికి తన సొంత నగదును వేతనాలుగా అందిస్తున్నారు. ఈ మేరకు ఆదివారం వీటిని మంగళగిరి ఘాట్‌రోడ్డులో వినియోగించారు.

హోరాహోరీగా ఫుట్‌బాల్ పోటీలు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే : వినుకొండ లయోలా పాఠశాలలో అండర్- 17 రాష్ట్రస్థాయి 68వ స్కూల్ గేమ్స్ బాల, బాలికల ఫుట్‌బాల్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. మొత్తం 13 జిల్లాల నుంచి 26 బాల, బాలికల జట్లు పాల్గొన్నాయి. శనివారం 8 మ్యాచ్‌లు ఆడగా.. ఆదివారం మిగిలిన మ్యాచ్‌లు సాగాయి. వీటిల్లో గెలుపొందిన జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరాయి. వాటి వివరాలను జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సురేష్‌కుమార్ వెల్లడించారు. బాలుర విభాగంలో గుంటూరు, ప్రకాశం, కడప, తూర్పు గోదావరి, అనంతపురం, చిత్తూరు, విశాఖపట్నం విజయం సాధించి క్వార్టర్ ఫైనల్‌కు చేరాయన్నారు. బాలికల విభాగంలో కర్నూలు, చిత్తూరు, విశాఖపట్నం, గుంటూరు, అనంతపురం, కడప క్వార్టర్ ఫైనల్‌కు వచ్చినట్లు పేర్కొన్నారు. సోమవారం వీటికి పోటీలు నిర్వహించి విజేతలను ప్రకటించనున్నట్లు వివరించారు. పరిశీలకుడు ప్రభాకర్, వ్యాయామోపాధ్యాయులు రాధాకృష్ణమూర్తి, చిరంజీవి, యలమంద, కొండలు, రాజేష్ సహకారం అందిస్తున్నారు.

క్రీడాకారులకు అన్ని ఏర్పాట్లు

అన్ని జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులకు సరైన వసతులు కల్పించాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలను ఆదివారం ఆయన పరిశీలించారు. జాతీయ పోటీలకు ప్రతిభ కలిగిన ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేయాలని సూచించారు.

పట్టభద్రులూ.. ఓటు నమోదు చేసుకోండి



రేపటి నుంచి నవంబరు 6 వరకు దరఖాస్తుకు అవకాశం

డిసెంబరు 30న తుది ఓటర్ల జాబితా ప్రచురణ

సత్తెనపల్లి, గుంటూరు, న్యూస్‌టుడే

ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో ఓటర్ల జాబితాకు ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి జిల్లా పరిధిలోనే ఓటరు నమోదు ప్రక్రియకు యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఆ మేరకు ఎన్నికల సంఘం ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రస్తుతం పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న కె.ఎస్. లక్ష్మణరావు పదవీ కాలం 2025, మార్చితో ముగియనుంది. ఈ నేపథ్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితా ప్రక్రియ అక్టోబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానుంది.

ఓటర్ల జాబితా షెడ్యూల్ ఇలా..

❖ ఓటరు నమోదుకు సెప్టెంబర్ 30న నోటిఫికేషన్ విడుదల ❖ 2024, అక్టోబర్ 1 నుంచి నవంబర్ 6వ తేదీ వరకు ఓటరు దరఖాస్తులు స్వీకరిస్తారు. ❖ నవంబర్ 23న డ్రాఫ్ట్ ఎలక్టోరల్ జాబితా ప్రకటన ❖ నవంబర్ 23 నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ ❖ డిసెంబర్ 25 నాటికి అభ్యంతరాల పరిష్కారం ❖ డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రకటన

నమోదు ఎలాగంటే...

ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు గుంటూరు జిల్లా అధికారి రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారు. గతంలో పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు నమోదు చేసుకున్న ఓటు ప్రస్తుతం ఉండదు. వారు కూడా కచ్చితంగా ఓటరుగా నమోదు చేసుకోవాల్సిందే. 2021, అక్టోబర్ నాటికి పట్టభద్రులైన వారు ఓటరుగా నమోదయ్యేందుకు అర్హులు. దరఖాస్తులు మండల కేంద్రాల్లోని ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో అందించవచ్చు. లేకుంటే ఆన్‌లైన్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చు. ఇందుకు సంబంధించి ఫారం18, 19ని నమోదు చేసి ఓటరుగా నమోదయ్యేందుకు దరఖాస్తు చేసుకోవాలి.

ఎరుపెక్కిన ఆకాశం



సూర్యాస్తమయ సమయంలో సూర్యుడు ఎర్రగా కనిసిపిస్తున్న దృశ్యాన్ని రెంటచింతల నుంచి గురజాల వెళ్లే రహదారిలో వాహన చోదకుడు ఒకరు తన సెల్‌ఫోన్‌లో ఆదివారం సాయంత్రం క్లిక్ మనిపించారు. – వెల్దుర్తి, న్యూస్‌టుడే

త్వరలో రైతు సమాచార కేంద్రం ప్రారంభం

బాపట్ల, న్యూస్‌టుడే: స్థానిక వ్యవసాయ కళాశాలలో 1980 బ్యాచ్ ఏజీ బీఎస్సీ పూర్వ విద్యార్థి సుంకు హరిప్రసాద్ అందజేసిన రూ.50 లక్షల విరాళంతో రైతు సమాచార కేంద్రాన్ని నిర్మిస్తున్నారు. 80 శాతానికి పైగా నిర్మాణ పనులు చేశారు. త్వరలో ఈ కేంద్రాన్ని ప్రారంభించి వివిధ పంటల వంగడాలు, సాగు పరిజ్ఞానాన్ని రైతుల కోసం ప్రదర్శనగా ఉంచనున్నారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణుల ద్వారా సాగుదారులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వనున్నారు. రానున్న రబీ నాటికి రైతు సమాచార కేంద్రం సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు ఏజీ కళాశాల అధికారులు కృషి చేస్తున్నారు. భవనానికి సుంకు హరిప్రసాద్ రైతు సమాచార కేంద్రంగా నామకరణం చేయనున్నారు.

సీతారాం ఏచూరికి నివాళి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే : దేశంలో ప్రజా సమస్యల పరిష్కారానికి సీతారాం ఏచూరి జీవితాంతం అవిశ్రాంత కృషి చేశారని వక్తలు పేర్కొన్నారు. స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఆదివారం కమ్యూనిస్టు నేత సీతారాం ఏచూరి సంస్మరణ సభ నిర్వహించారు. ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, సీపీఎం సీనియర్ నేత ఎంఎ గఫూర్, జిల్లా కార్యదర్శులు గుంటూరు విజయ్‌కుమార్, మారుతీ వరప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారాం చిత్రపటానికి నివాళి అర్పించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ దేశంలో ఆర్థిక సంస్కరణల చెడు ప్రభావాన్ని సీతారాం గుర్తించి వ్యతిరేకించారని, దేశ సంపద అందరికీ సమానంగా పంపిణీ కావాలన్న లక్ష్యంతో కృషి చేసినట్లు చెప్పారు. ప్రపంచీకరణ కారణంగా సహజ వనరులు కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లిపోయాయని తెలిపారు. సీపీఎం నేత గఫూర్ మాట్లాడుతూ ప్రజలను చైతన్యవంతం చేయడం, ప్రజల జీవితంలోని ప్రతి అంశాన్ని గుర్తించి స్ఫూర్తి నింపటమే మార్క్సిజం అని సీతారాం విశ్వసించారని, రాజ్యాంగంలోని ప్రతి అంశంలోని మూలభావనను గుర్తించిన వ్యక్తి ఆయన అన్నారు. ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ దేశంలో రాజకీయ నేతలకు సీతారాం స్ఫూర్తిదాయకమని చెప్పారు. సమావేశంలో వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

నచ్చినోళ్లకు నచ్చిన పోస్టింగులు..

- వాణిజ్యపన్నుల శాఖలో లోపించిన పారదర్శకత
- ఆడిట్ శిక్షణ తీసుకున్న అధికారిని మేనేజర్ పోస్టులోకి బదిలీ
- ప్రభుత్వానికి ఫిర్యాదు చేసిన గుంటూరు జిల్లా నాయకుడు

ఈనాడు, అమరావతి

వాణిజ్యపన్నులశాఖ ఉద్యోగుల బదిలీల్లో పారదర్శకత లోపించింది. తాజాగా జరిగిన బదిలీలపై గుంటూరు జోన్ పరిధిలోని ఉద్యోగవర్గాలు మండిపడుతున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలు, నిబంధనలకు భిన్నంగా ఈ బదిలీలు జరిగాయని కమర్షియల్ టాక్సెస్ గెజిటెడ్ అధికారుల సంఘం తప్పుబట్టింది. బదిలీల్లో అక్రమాలు జరిగాయని ఆసంఘ ప్రతినిధులు రాతపూర్వకంగా ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. పన్నుల ఎగవేతను గుర్తించడానికి శాఖలో ప్రత్యేకంగా ఆడిట్ నిర్వహణపై అనుభవం కలిగిన అధికారులను గుర్తించి వారికి పెద్ద మొత్తంలో ఖర్చు భరించి ప్రభుత్వం శిక్షణ ఇప్పించింది. వారిని ఆ పోస్టుల్లో మాత్రమే వాడుకోవాలి. కానీ ప్రస్తుత బదిలీల్లో ఆడిటింగ్ నిర్వహణపై శిక్షణ పొందిన డీసీటీవో ఒకరిని నిబంధనలకు విరుద్ధంగా గుంటూరులో ఓ డివిజన్‌కు మేనేజర్‌గా బదిలీ చేశారు. అలాంటప్పుడు వారికి ప్రభుత్వం రూ. లక్షలు వెచ్చించి శిక్షణ ఇప్పించడం నిధులను వృథా చేయడమే కదా? పరిపాలనా పోస్టులకు బదిలీ చేయడం వల్ల ఏమి ఉపయోగమని ప్రశ్నిస్తున్నారు. ఇదొక్కటే కాదు గుంటూరు జోన్ పరిధిలో ఐదేళ్ల సర్వీసు నిండిన వారిలో నలుగురు అధికారులు ఉన్నారు. వారిని కచ్చితంగా బదిలీ చేయాలి. కానీ రిక్వెస్ట్ బదిలీలు కోరుకున్న వారిని నెల్లూరు జిల్లా నుంచి గుంటూరు డివిజన్‌కు బదిలీ చేసి..వారికి ప్రాధాన్యమివ్వడంపై విమర్శలు వచ్చాయి. కీలకమైన పిడుగురాళ్లకు ఇప్పుడు అసలు సీటీవోనే లేరు. తాజాగా జరిగిన బదిలీల్లో పులివెందులకు చెందిన ఓ అధికారిని ఇక్కడకు బదిలీ చేయగా, ఆయన ఇక్కడ చేరనని చెప్పడంతో ఆగమేఘాల మీద బదిలీలు ముగిశాక ఆయనొక్కరికే రివైజ్డ్ ఆర్డర్ ఇచ్చారు. దాని వెనుక అంతరార్థం ఏమిటో తెలియదు. గుంటూరు-1 డివిజన్‌లో డీసీటీవో అశోక్‌కుమార్‌కు ఇక్కడ ఐదేళ్ల సర్వీసు నిండింది. ఆయన్ని గుంటూరు-2 డివిజన్‌కు బదిలీ చేయాలి. కానీ ఒకటో డివిజన్ పరిధిలోని పెదకాకానికి బదిలీచేశారు. పెదకాకాని సర్కిల్‌లో పనిచేస్తున్న శ్రీనివాసులకు ఇక్కడ ఐదేళ్ల సర్వీసు పూర్తయ్యింది. ఆయన్ని గుంటూరు-2 డివిజన్‌కు బదిలీ చేయాలి. నిబంధనలకు విరుద్ధంగా నెల్లూరు డివిజన్‌కు మార్చారు. అయితే బాపట్లలో పనిచేసే పి.శేషగిరిరావు, కమిషనర్ కార్యాలయంలో పనిచేసే ఎల్.రాధిక, నెల్లూరులో పనిచేసే ఎం.చంద్రశేఖర్‌ను గుంటూరు డివిజన్‌కు మార్చారు. వారి బదిలీలు సరికాదని ఉన్నతాధికారులే వారిని ఏరికోరి ఇక్కడకు మార్చారనే ఆరోపణలు వినవస్తున్నాయి.

జిల్లా రాష్ట్ర పన్నుల కార్యాలయము
DISTRICT STATE TAX OFFICE
GUNTUR

వైకాపా వీర భక్త అధికారులకు మంచి పోస్టింగులు

వైకాపా ప్రభుత్వం కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ పేరుతో గ్రానైట్ వ్యాపారం బాగా జరిగే చిలకలూరిపేట, వినుకొండ, మాచర్ల, అద్దంకి ప్రాంతాల్లోని సీటీవో కార్యాలయాలను రద్దుచేసి వాటిని ఇతర ప్రాంతాల్లో కలిపారు. నాడు ఈ కార్యాలయాల రద్దు వెనుక వైకాపా నేతల ప్రయోజనాలు దాగి ఉన్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఆ పార్టీకి చెందిన నేతలకు వ్యాపారులు కప్పం కడితే చాలు సంబంధిత లారీలను ఎవరూ చెక్ చేయకుండా పంపేలా గ్రానైట్ ఇలాకాలోని కార్యాలయాలను ఎత్తేశారు. నాడు కార్యాలయాలను రద్దు చేసి వైకాపా నేతలకు వ్యక్తిగత ప్రయోజనం సమకూరేలా వ్యవహరించిన ఉన్నతాధికారులే నేడు బదిలీల్లో చక్రం తిప్పారు. వారి చెప్పు చేతుల్లో ఉండే వైకాపా వీర భక్త అధికారులకు కీలక స్థానాలు దక్కాయి. అదెలా సాధ్యపడిందని కొందరు ప్రశ్నిస్తున్నారు.

విచారణ జరిపించాలి: ఉద్యోగుల సంఘం

ఈ అక్రమాలపై ఇప్పటికే ప్రభుత్వ దృష్టికి రాతపూర్వకంగా తీసుకెళ్లామని ఏపీ కమర్షియల్ టాక్సెస్ గెజిటెడ్ అధికారుల సంఘం నాయకుడు, గుంటూరు జిల్లా వాణిజ్యపన్నుల అధికారి హరికృష్ణ తెలిపారు. తాను సంఘంలో రాష్ట్ర బాధ్యతల్లో ఉన్నాను. తనకు ఐదేళ్ల సర్వీసు నిండింది. అయితే ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల్లో ఇలా సర్వీసు నిండిన వారిని అదే పట్టణంలోని వేరే డివిజన్ కార్యాలయానికి బదిలీ చేయాలని స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయి. అయితే అందుకు భిన్నంగా తనను నెల్లూరు మార్చారు. బదిలీల్లో పారదర్శకత లోపించిందని చెప్పడానికి నాకు జరిగిన అన్యాయమే నిదర్శనమన్నారు. దివ్యాంగుడైన డీసీటీవో రవీంద్రబాబు రాష్ట్ర సంఘంలో ఉన్నారు. ఆపై ఆయన దివ్యాంగుల ఉద్యోగుల సంఘ నాయకుడు. ఆయన్ని భీమవరం సర్కిల్ నుంచి విజయవాడకు బదిలీ చేశారు. వాస్తవానికి దివ్యాంగులను బదిలీ చేయరాదని సూచించింది. ఈ బదిలీ ఎలా చేశారని ఆయన ప్రశ్నించారు.

(c) eenadu

వరి సాగుకు అందని డీఏపీ

- బహిరంగ మార్కెట్లో అధిక ధరకు విక్రయం
- అధికారుల చర్యలు తప్పనిసరి

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే

సాగు చేసిన వరి

మండలంలోని అలవాల రైతులు స్థానిక రైతు సేవా కేంద్రంలో డీఏపీ లభించక పట్టణానికి వెళ్లి కొన్నారు. దీంతో బహిరంగ మార్కెట్‌లో రూ. 40 నుంచి రూ. 50 వరకు కట్టకు అదనంగా చెల్లించటంతో పాటు ఆటో బాడుగ కలిపి రూ. 80 వరకు అదనపు భారంగా మారింది. ఇదే విషయాన్ని రెండు రోజుల క్రితం అలవాలలో నిర్వహించిన మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఇది ఒక ఆ గ్రామంలోనే కాదు.. మగాణి సాగు చేసిన ప్రతి గ్రామంలో రైతులు డీఏపీ కోసం పడుతున్న ఇబ్బంది.

❖ ఖరీఫ్ సీజన్‌లో అన్నదాతకు వాతావరణం అనుకూలించి జూన్, జూలై తొలి రెండు నెలల్లో లోటు వర్షపాతం నమోదైంది. దీంతో కాడి పడేయాల్సి వస్తుందేమోనని ఆందోళన చెందారు. ఆగస్టు చివరిలో వరుణుడు కరుణించగా ఆశలు చిగురించాయి. ఖరీఫ్‌లో సాగునీరు పుష్కలంగా ఉండటంతో జిల్లాలో రైతులంతా వరి సాగుకు మొగ్గు చూపారు. జిల్లాలో వరి సాగు సాధారణ విస్తీర్ణం 42 వేల హెక్టార్ల అయితే నేటికి 52 వేల హెక్టార్లలో చేశారు. ఇది పెరిగే అవకాశం ఉంది. గతేడాది కేవలం పదివేల హెక్టార్లే నమోదైంది. వరిసాగు రైతులకు డీఏపీ అందటం లేదు. రైతు సేవా కేంద్రాలు, జీడీసీఎంఎస్ కేంద్రాల్లో నిల్వ లేదన్న బోర్డు దర్శనమిస్తోంది. ప్రైవేటు వ్యాపారులు బయట మార్కెట్లో ఎమ్మార్పీ కన్నా అదనంగా వసూలు చేస్తున్నారు. నరసరావుపేట పరిసర ప్రాంతాల్లో డీఏపీ ఒస్తా రూ. 1450కి విక్రయిస్తున్నారు. జిల్లాలో రైతు సేవా కేంద్రాల్లో, జీడీసీఎంఎస్ కేంద్రాల్లో డీఏపీ అందుబాటులో లేక ఎరువుల కొనేందుకు గ్రామీణ ప్రాంతాల రైతులు పట్టణాలకు వెళ్లాల్సి ఉంది. దీంతో మరింత అదనంగా భారం పడుతుంది.

డీఏపీ కోసం రైతుల ఇక్కట్లు

52 వేల హెక్టార్లపైగా సాగు

జిల్లాలో నేటికి 52 వేల హెక్టార్లపైగా వరి సాగు చేశారు. రెండేళ్లగా సాగునీరు సక్రమంగా అందక వరిసాగు పెద్దగా చేపట్టలేదు. తిండి గింజలు, పశువులకు మేత లేక ఇబ్బంది పడుతున్న సమయంలో తుపాన్ల ప్రభావాలతో జలాశయాలు నిండి సాగునీరు పుష్కలంగా ఉండటంతో వరిసాగుకు మొగ్గు చూపారు. సాధారణ విస్తీర్ణం 42 వేల హెక్టార్లు కాగా ఇప్పటికే 52 వేల హెక్టార్లలో వరిసాగు చేశారు. రబీలోనూ చేయటానికి పలు చోట్ల నారుమడులు సిద్ధం చేశారు. వరి నాట్లు వేశాక తొలిసారి రైతులు ఎకరాకు మూడు నుంచి రెండు బస్తాల డీఏపీ వేస్తారు. దీంతో ఒక్కసారిగా దానికి గిరాకీ ఏర్పడింది.

రూ.80 నుంచి రూ.100 ఎక్కువ వసూలు

అన్నదాతలు పంటకు బలం పెడటానికి మూడు నుంచి రెండు డీఏపీ బస్తాలు, యూరియాతో కలిసి చల్లుతారు. వీరికి రైతు సేవా కేంద్రాల్లో, జీడీసీఎంఎస్ కేంద్రాల్లో డీఏపీ దొరకటం లేదు. ఇదే అదునుగా భావించి ప్రైవేటు వ్యాపారులు కట్టకి మనిషి బట్టి గరిష్ఠంగా రూ. 1450 వరకు విక్రయిస్తున్నారు. రైతు సేవా కేంద్రాల్లో, జీడీసీఎంఎస్ కేంద్రాల్లో డీఏపీ ఎమ్మార్పీ ధర రూ. 1350 మాత్రమే. అధికారులు స్పందించి డీఏపీ ఎమ్మార్పీకి విక్రయించేలా చర్యలు తీసుకోవటంతో పాటు స్థానికంగా అందుబాటులో ఉంచితే అన్నదాతలపై రవాణా భారం పడదు.

దసరా పండగకు ఉడకనున్న కందిపప్పు

సత్తెనపల్లి, నరసరావుపేట టౌన్, న్యూస్‌టుడే

రేషన్ కార్డుదారులకు పంపిణీకి ఏర్పాట్లు

దసరా పండగకు కందిపప్పు ఉడకబోతుంది. పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం కలిగించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. రేషన్ కార్డుదారులకు కిలో చొప్పున కందిపప్పు అందించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వచ్చే నెల 1 నుంచి చౌకధరల దుకాణాలు, ఎండీయూ వాహనాల్లో కందిపప్పు పంపిణీ చేయనున్నారు. వీటితో పాటు యథావిధిగా బియ్యం, పంచదార అందించనున్నారు. పౌర సరఫరాల శాఖ ద్వారా జిల్లాలో రైతుల నుంచి సేకరించిన కందులు ఇప్పుడు అల్పాదాయ కుటుంబాలకు ఊరటనివ్వబోతున్నాయి. మిల్లుల నుంచి వచ్చిన కందిపప్పును సోమవారం సాయంత్రంలోగా చౌక ధరల దుకాణాలకు సరఫరా చేసేందుకు పౌర సరఫరాల సంస్థ ఏర్పాట్లు చేసింది.

రేషన్ సరకులు తీసుకుంటున్న కార్డుదారులు

గత ప్రభుత్వంలో బకాయిలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కందిపప్పు సరఫరాపై దృష్టి సారించింది. గత ప్రభుత్వం పంపిణీదారులకు రూ.కోట్ల బకాయిలు పెట్టి వెళ్లడంతో ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో బియ్యం, పంచదారతోనే సరిపెట్టుకోవాల్సి వస్తోంది. గత మార్చి నుంచి చౌక ధరల దుకాణాల్లో కందిపప్పు పంపిణీ నిలిచిపోయింది. గత సంవత్సరం రైతుల నుంచి సేకరించిన కందులు ప్రస్తుతం మిల్లుల్లో మర వేయించి జిల్లాలోని కార్డుదారులకు అందించబోతున్నారు. ప్రస్తుతం 525 మెట్రిక్ టన్నుల కందిపప్పు అందుబాటులో ఉందని అంచనా. దీనికి తోడు రాష్ట్ర సరఫరాదారుల నుంచి సరకు అందితే మరింత మేలు జరగబోతుంది. అందరికీ పప్పు అందనుంది.

❖ జిల్లాలోని 1289 చౌకధరల దుకాణాలకు 5. 25 లక్షల కేజీల కందిపప్పును 30వ తేదీలోగా సరఫరా చేయనున్నట్లు పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ వరలక్ష్మి చెప్పారు.

జిల్లాలో చౌకధరల దుకాణాలు : **1289**

మొత్తం రేషన్ కార్డులు : **6,45,110**

దుకాణాలకు సరఫరా చేస్తున్న కందిపప్పు : **5.25 లక్షలు**

ప్రతినెలా సరకులు తీసుకుంటున్నవారు : సగటున 85 శాతం మంది. దీంతో అందరికి కార్డుకు కిలో చొప్పున కందిపప్పు అందుతాయని అధికారులు అంచనా వేశారు

బహిరంగ మార్కెట్‌లో కందిపప్పు ధర : వివిధ రకాలను బట్టి రిటైల్‌లో కిలో రూ.160 నుంచి రూ.170 వరకు ఉంది.

చౌకధరల దుకాణంలో అందించే కందిపప్పు ధర : **కిలో రూ.67**

సందడిగా యూటీఎఫ్ జిల్లా క్రీడా పోటీలు

పోటీలకు తరలివచ్చిన ఉపాధ్యాయినులు

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే : స్థానిక డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో యూటీఎఫ్ స్వర్ణోత్సవాల్లో భాగంగా జిల్లాస్థాయి క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. వీటిని ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణోత్సవాల సందర్భంగా యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించటం అభినందనీయమని చెప్పారు. క్రికెట్, చెస్, క్యారమ్స్, షాట్‌పుట్, షటిల్, జావిలింగ్ త్రో, రన్నింగ్, వేగంగా నడవటం తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణ్‌రావు బహుమతులు అందించారు. ఈ పోటీలను యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు కె. శ్రీనివాసరెడ్డి, జిల్లా అధ్యక్షుడు పి. ప్రేమ్‌కుమార్, సహాధ్యక్షులు ఎ. భాగేశ్వరిదేవి, ఎం. మోహనరావు, ప్రధాన కార్యదర్శి విజయసారధి, కోశాధికారి జె. వాల్యానాయక్ పర్యవేక్షించారు.

బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చదలవాడ

మానవతావాది జాషువా

నరసరావుపేట అర్బన్ : సమాజంలో వర్ణ వివక్షకు వ్యతిరేకంగా సాహిత్యం ద్వారా పోరాడి చైతన్యం నింపిన మానవతావాది గుర్రం జాషువా అని తెదేపా సీనియర్ నేత వర్ల రామయ్య అన్నారు. స్థానిక భువనచంద్ర టౌన్‌హాల్‌లో జీవనజ్యోతి సంస్థ మూడు రోజుల పాటు నిర్వహించిన జాతీయ నాటక కళాపరిషత్ ఆదివారం ముగిసింది. ముగింపు సభలో పాల్గొన్న వర్ల రామయ్య విజేతలకు బహుమతులు అందజేశారు కార్యక్రమంలో నిర్వాహకులు వెంకట్రావు, ఇనగంటి జగదీష్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న తెదేపా వర్ల రామయ్య

నేటి నుంచి అందుబాటులో ఉచిత ఇసుక

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: గృహ వినియోగదారులకు సోమవారం నుంచి ఉచిత ఇసుక అందుబాటులో ఉంటుందని కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. *sand.ap.gov.in* పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుని నగదు చెల్లించి దరఖాస్తు చేసుకున్న వారికి ఉచిత ఇసుక ఇస్తారన్నారు. సొంత వాహనం కలిగిన వారికి స్లాట్ ఇస్తున్నామని, స్లాట్‌లోకి వెళ్లి ఇసుక తెచ్చుకోవాలన్నారు. సొంత వాహనం లేని వారికి ప్రభుత్వమే సమకూర్చుతుందన్నారు.

శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం - మంగళగిరి - గుంటూరు జిల్లా

సీల్డ్ టెండరు-కం-బహిరంగ వేలం పాట ప్రకటన

శ్రీ స్వామి వారి దేవస్థానమునకు సంబంధించిన మంగళగిరి పట్టణములో టిడ్కో గృహముల వద్ద గల దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్‌లో గల 6 షాపులను ది. 07-10-2024 ఉదయం గం॥ 11-00 లకు సీల్డ్ టెండర్లు - కం- బహిరంగ వేలం పాటను షాపింగ్ కాంప్లెక్స్ నందు నిర్వహించబడును. కావున ఆసక్తిగల వారు పూర్తి వివరములకు దేవస్థానం కార్యాలయం నందు సంప్రదించగలరు.

ఇట్లు, సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి

పెండింగ్ బకాయిలు విడుదల చేయండి

గుంటూరు, న్యూస్‌టుడే : ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలు విడుదల చేసేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఏపీ జేఏసీ సెక్రటరీ జనరల్, యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాద్ అన్నారు. ఆదివారం యూటీఎఫ్ హాల్‌లో జిల్లా అధ్యక్షురాలు బి. ఆదిలక్ష్మి అధ్యక్షతన కార్యవర్గం సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథి ప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు, పీఎఫ్ సాధన కోసం పోస్టుల అప్‌గ్రేడేషన్ కోసం యూటీఎఫ్ నుంచి నాలుగు దశల పోరాటం ఉంటుందని చెప్పారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 91699 22299.

FINANCIAL SERVICES

పర్సనల్, వ్యవసాయ భూములకు, రైతులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు, ఇండస్ట్రీలకు తక్కువ వడ్డీకే ఫైనాన్స్ ఇవ్వబడును. Cell: 90632 90864.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు. గుంటూరు:- మాదవి గ్రాండ్ లాడ్జి, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీనెల 1, 15 తేదీల్లో లాడ్జిలో మందులు.

REAL ESTATE

PLOT FOR SALE

BAPATLA

చీరాల, హరిప్రసాద్‌నగర్, రైల్వే స్టేషన్ దగ్గరలో అన్ని సదుపాయలు, ఇళ్ళు ఉన్న మంచి కాలనీలో 8 సెంట్లు ఉన్న ఇంటి స్థలం అమ్మకానికి కలదు. Ph:9618306469.

GENERAL

గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని గోరంట్లలో పంచాయతీ ఆఫీసు ఎదురు లైను ఇళ్ళు మధ్యలో 450 గజాల స్థలం మొత్తంగా/ విడివిడిగా అమ్మబడును. 75699 85166.

దసరా ఆఫర్ రిజిస్ట్రేషన్ ఫ్రీ గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని గోరంట్ల నందు 400 చ॥గ॥ ఉత్తరం పడమర కార్నర్ ప్లాట్, 200 చ॥గ॥ తూర్పు ఫేసింగ్ ఊడా అప్రూవల్ కలిగిన ప్లాట్ అమ్మకం. 95157 14607.

TO LET

COMMERCIAL

గుంటూరు అరండల్‌పేట 3/2 జైన్ టెంపుల్ ప్రక్కన నార్త్‌ఫేసింగ్ గ్రౌండ్ ఫ్లోర్ & ఫస్ట్ ఫ్లోర్ కమర్షియల్స్‌కు అద్దెకు ఇవ్వబడును. సంప్ర‌: 94407 68104.

JOBS

REQUIREMENT: Billing cashier for Restaurant Exp: 1 to 3 yrs Qualification: Any Degree + computer knowledge. 63036 36898.

Wanted Junior Accountants (Male Only) to work in a reputed construction Company in Guntur. Q: B.Com/ MBA with MS Office & Tally experience: 83284 41444.

Wanted Experienced Faculties to Teach MS Office, C Language, Java, Python, Tally, SAP, Auto CAD, 3DS Max, Revit, Catia, Spoken English. Ph: 82971 81899.

Wanted Accountant (F) well knowledge of accounting in Computers (MS Word, MS Excel etc) Note: Min Exp: 2 Years/ Salary: 20,000/- Timings: 10AM - 7.30 PM. ✆: 77028 34555.

టీమ్‌లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ బ్యాంక్ అనుబంధ సంస్థలో కావలెను. Sal+INC 40 వేలు. వ: 30-65 Q:10th +. రిటైర్డ్, వ్యాపారస్తులు, ఇన్సూరెన్స్ ఏజంట్స్, మార్కెటింగ్. ✆ 99666 34511.

హైదరాబాద్ స్టార్ హోటల్స్ మల్టీప్లెక్స్ సినిమా థియేటర్లలో బాయ్స్ & గర్ల్స్ కావలెను. రూమ్, ఫుడ్ బస్ పాస్ ఫ్రీ. శాలరీ: 16000-25000. Ph: 9550110629, 8466882075.

ప్రముఖ చిల్లీస్ ఎక్స్‌పోర్ట్ సంస్థ నందు పనిచేయుటకు 3 సం॥ల అనుభవం కలిగిన అకౌంటెంట్ కావలెను. 90147 42663, 77806 68407.

హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18k. ✆ 96405 28899, 96406 48899.

త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం. 18 K. ✆ 85209 80099, 85208 74499.

D.T.P./ గ్రాఫిక్ డిజైనర్స్ హైదరాబాద్, గుంటూరు, విజయవాడలలో పనిచేయుటకు డిగ్రీ, ఇన్‌డిజైన్, ఫోటోషాప్, తెలుగు యాపిల్ కీబోర్డ్‌పై అనుభవం ఉన్నవారు రెజ్యూములను hoadvtjobs@gmail.com కు పంపగలరు.

రాయల్ ఎన్ఫీల్డ్ షోరూమ్ గుంటూరు నందు పనిచేయుటకు మేనేజర్ (exp.2సం॥), సేల్స్ ఎగ్జిక్యూటివ్ (M/F, exp.2సం॥), మెకానిక్స్ (గుంటూరు, చిలకలూరిపేట, పొన్నూరు) కావలెను. ✆ 83416 22655, 81430 08501.

గుంటూరులో ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు హౌస్ కీపింగ్ స్టాఫ్ మరియు రిసెప్షన్ నిస్ట్. రూమ్ సర్వీస్ బాయ్స్, వాచ్‌మెన్ కావలెను. సంప్ర‌: ✆ 97011 71116.

విశ్రాంత ఉద్యోగులకు శుభవార్త! అదనపు ఆదాయం కొరకు గుంటూరు నగరంలోని ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థతో కలసి పనిచేయుటకు 50 సం॥ పైబడి 10th పాస్ అయిన వారు కావలెను. ✆ 81210 09396.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/-

3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/-

3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..

ఈనాడు లో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి:

8008510541

నూతన కార్యవర్గ ఎన్నిక

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: కేంద్ర సహకార బ్యాంకు ఉద్యోగుల అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఆదివారం ఆ బ్యాంకు తెనాలి శాఖలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం అయింది. నూతన కార్యనిర్వహక అధ్యక్షుడిగా కె. ఎ. మహేంద్ర రావు, జిల్లా అధ్యక్షుడిగా సుంకర శ్రీనివాసన్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోనేరు బాలాజీ ప్రసాద్, కోశాధికారిగా దొప్పలపూడి శ్రీనివాస్ వ్యవహరించనున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. వాణిజ్య బ్యాంకు ఉద్యోగులతో సమానంగా వేతనాలు సాధించాలని, బ్యాంకు నుంచి తీసుకొనే అన్ని రకాల రుణాలకు యాజమాన్యం నూరుశాతం బీమా కల్పించాలని కోరారు.

91.9 FM Vijayawada

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008538017

పేదల కాలనీల్లో మళ్లీ ఇంటి పనులు

- గడువులోపు పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం నిర్దేశం
- మన ఇల్లు.. మన గౌరవం పేరిట అవగాహన సదస్సులు

వినుకొండ, చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే

పేదలందరికీ ఇళ్లంటూ జగనన్న లేఅవుట్ పేరిట వైకాపా ప్రభుత్వం నాడు పెద్దఎత్తున ప్రచారం చేసింది. వసతుల పేరిట భారీగా ఖర్చు చేసినా అసలు లక్ష్యం నెరవేరకుండానే గాలికొదిలేసింది. పలు లేవుట్లలో ఇళ్ల నిర్మాణం మొదలు పెట్టకపోగా ప్రారంభించిన చోట వివిధ స్థాయిల్లో అసంపూర్తిగా నిలిచాయి. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి (వచ్చే ఏడాది మార్చి లోపు) ఆగిన ఇళ్లను పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. 'మన ఇల్లు- మన గౌరవం' పేరిట శనివారం నుంచి లబ్ధిదారులలో అవగాహన సదస్సులకు శ్రీకారం చుట్టింది. వారి ఇబ్బందులు తెలుసుకొని పరిష్కరిస్తామని అధికారులు భరోసా కల్పిస్తున్నారు.

పల్నాడు జిల్లా వివరాలు	
మంజూరైన ఇళ్లు	39,626
పూర్తయినవి	14,689
పురోగతిలో ఉన్నవి	15,557
మొదలు కానివి	9,380

జాలలపాలెం లేఅవుట్‌లో వినుకొండ పేదలకు ఇళ్లు నిర్మిస్తున్న కాలనీ

❖ పీఎంఏవై 1.0 కింద కేంద్రం మంజూరు చేసిన ఇళ్లను నాటి వైకాపా ప్రభుత్వం (2019-2024) జగనన్న కాలనీల పేరుతో నిర్మాణం చేపట్టింది. ఇందుకు అవసరమైన భూముల సేకరణకు లేఅవుట్ల పేరుతో భారీగా ఖర్చు చేసింది. ఇందులో అక్రమాలు జరిగాయని నాడు ఆరోపణలొచ్చాయి. నేల చదును, మెరక తోలడం పనులను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టి అస్మదీయులకు కట్టబెట్టారు. చాలాచోట్ల ఊరికి దూరంగా.. నివాసానికి అనువుగా లేని చోట లబ్ధిదారులు ఇళ్లు కట్టుకోవడానికి ఆసక్తి చూపలేదు. ఒత్తిడితో నిర్మాణం మొదలు పెట్టినా అవి పూర్తి చేయకుండా ఆపేశారు. వినుకొండ పట్టణానికి 4637 ఇళ్లు మంజూరు చేస్తే ఇప్పటి వరకు 1775 మాత్రమే పూర్తయ్యాయి. కేంద్రం 2025 ఏప్రిల్ నుంచి పీఎంఏవై 2.0 కార్యక్రమం అమలు చేసున్న నేపథ్యంలో 1.0 కింద మంజూరైన ఇళ్లు పూర్తి చేయనట్లయితే భవిష్యత్తులో కేటాయింపులపై ప్రభావం చూపే అవకాశం ఉందన్న ఆలోచనతో ప్రభుత్వం అప్రమత్తమైంది.

చిలకలూరిపేట మండలం బొప్పూడిలో కంపచెట్లతో జగనన్న లేఅవుట్

❖ చిలకలూరిపేట పట్టణ ప్రజలకు సమీపంలోని పసుమర్రు వద్ద 5 లే- అవుట్లు ఏర్పాటు చేసి వైకాపా ప్రభుత్వంలో 7865 మందికి నివేశన స్థలాలు అందజేశారు. అందులో మొదట 5 వేల మందికి పైగా లబ్ధిదారులకు ఇళ్ల కట్టుకునేందుకు అనుమతులు ఇచ్చారు. కానీ చాలా రోజులు ఎవరూ ముందుకు రాలేదు. ఇప్పటి వరకు కేవలం 167 నిర్మాణాలు పూర్తయ్యాయి.

సమస్యల పరిష్కారానికి

తాపీమేస్త్రీలు, మెటీరియల్ సరఫరాదారులతో లబ్ధిదారులను సమన్వయం చేయడం, పెండింగ్‌లో ఉన్న కట్టిన ఇళ్లను రికార్డు చేయడం, అవసరమైన వారికి ఇసుక, సిమెంట్ సరఫరా చేయడం, పూర్తి చేసినా బిల్లు అందకుంటే కారణాలను గుర్తించడం, విద్యుత్తు సమస్యలు పరిష్కరించడం, డ్వాక్రా మహిళలకు అదనపు రుణం అందనట్లయితే మంజూరు చేయించడం అవగాహన సదస్సుల ముఖ్య ఉద్దేశం. వీటిని పరిష్కరించి సకాలంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడం అంతిమ లక్ష్యం. ఇందుకు ప్రజాప్రతినిధులను సదస్సులకు ఆహ్వానిస్తున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం

ఇళ్లు పూర్తి చేసేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేశాం. లబ్ధిదారులు చెప్పిన సమస్యలు నమోదు చేసి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. పూర్తి చేయని వారికి తర్వాత బిల్లు రాదని చెబుతున్నాం.

- శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ, డీఈఈ, వినుకొండ

బెంచ్ ప్రెస్ నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీలకు గురజాల విద్యార్థి

కార్తీక్

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: బెంచ్ ప్రెస్ నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీలకు గురజాలకు చెందిన కత్తి కార్తీక్ ఎంపికయ్యాడని కోచ్ కత్తి జోజిబాబు తెలిపారు. వచ్చే నెల 14 నుంచి 18 వరకు గోవాలో జరగబోయే అండర్ 53 సబ్‌జూనియర్ విభాగంలో పవర్ లిఫ్టింగ్ పోటీలో పాల్గొంటాడన్నారు. ఈ పోటీలో రాష్ట్రం నుంచి కార్తీక్ ఒక్కడే ఎంపికైనట్లు తెలిపారు. స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వచ్చే నెల 1న తైక్వాండో జిల్లా జట్ల ఎంపిక ప్రక్రియ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వచ్చే నెల 1న తెనాలి పట్టణంలోని చెంచుపేట డీఎస్ఏ స్టేడియంలో అండర్-19 తైక్వాండో జిల్లా జట్ల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి జి. నరసింహరావు తెలిపారు. పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు 2006 జనవరి 1వ తేదీ తర్వాత జన్మించిన వారై ఉండాలన్నారు. ఆధార్ కార్డు, ప్రిన్సిపల్ ధ్రువీకరణతో పదో తరగతి మార్కుల జాబితాను వెంట తీసుకుని రావాలని ఆయన కోరారు.

డంపింగ్ యార్డుగా మార్చేశారు

యార్డులో వ్యర్థాలు, పిచ్చిచెట్లు

నరసరావుపేట మార్కెట్ యార్డులో అపరిశుభ్రత నిర్వహణ సక్రమంగా లేక ముళ్ల పొదలు, చెత్తా చెదారంతో డంపింగ్ యార్డును తలపిస్తోంది. ఈవీఎంలు, పౌర సరఫరాల సంస్థ మండల స్థాయి గోదాము, వ్యవసాయ శాఖ ఏడీఏ, ఏవో, అగ్రి ల్యాబ్ ఇందులోనే ఉన్నాయి. పలువురు అధికారులు, రైతులు నిత్యం సందర్శించే ఈ యార్డులో అపరిశుభ్రత నెలకొంది. అధికారులు స్పందించాల్సి ఉంది.

- న్యూస్‌టుడే, నరసరావుపేట టౌన్

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 121, రిటైల్ ధర - 143, చికెన్ విత్‌స్కిన్ - 207, చికెన్ స్కిన్‌లెస్ - 236.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -116 రిటైల్ ధర 138 చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 248 చికెన్ స్కిన్‌లెస్ - 258.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 535 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ. 84/-.

2న మెగా రక్తదాన శిబిరం

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : మహాత్మాగాంధీ జయంతి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి చిన నారాయణమ్మ జ్ఞాపకార్థం స్థానిక వేంకటేశ్వర స్వామి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో బుధవారం ఉదయం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వాసవి యువగళం, క్రేజీ గైస్, శ్రీ బాల గణపతి యూత్, ఫైర్ ఆర్మీ యూత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు హాజరవుతారని పేర్కొన్నారు.

13 మంది జూదరుల అరెస్టు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : మండలంలోని పసుమర్రు పరిధిలో జూదం ఆడుతున్న 13 మందిని గ్రామీణ ఎస్సై అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది దాడిచేసి పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 7,400 స్వాధీనం చేసుకున్నారు.

పోటీల్లో శావల్యాపురం విద్యార్థినుల ప్రతిభ

లూథియా, దేవమణి

శావల్యాపురం, న్యూస్‌టుడే : హరియాణ రాష్ట్రంలో 25 నుంచి 28 వరకు నిర్వహించిన జాతీయ స్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో రాష్ట్ర జట్టు తరపున పాల్గొన్న శావల్యాపురం ప్రభుత్వ జడ్పీ పాఠశాలకు చెందిన ఇంటర్ విద్యార్థినులు ముట్లూరి లూథియా, బండారు దేవమణి ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయిని బొడ్డపాటి విజయలక్ష్మి ఆదివారం తెలిపారు. వ్యాయామోపాధ్యాయుడు రాగుల రాధా కృష్ణమూర్తి మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థినులు వెండి పతకాలు సాధించారని పేర్కొన్నారు. క్రీడాకారులకు పీఎంసీ ఛైర్మన్ పాటిబండ్ల శ్రావణ్‌కుమార్, సీనియర్ ఉపాధ్యాయుడు బి. వి. నాగేశ్వరరావు, కె. శ్రీనివాసరాజు, వి. శ్రీనివాసరావు, జి. రవి, సురేష్, విమలకుమారి, కవిత, కొడాలి శ్రీకాంత్ అభినందనలు తెలిపారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589, 91549 76437

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

ఆర్థిక సాయం అందించాలని వినతి

వివరాలు తెలుసుకుంటున్న సీఎం చంద్రబాబునాయుడు

వినుకొండ, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన పేద క్రీడాకారుడు షేక్ అబ్దుల్లా శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి ఆర్థిక సాయం అందించాలని అభ్యర్థించాడు. రానున్న ఒలింపిక్ పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన శిక్షణ, సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశాడు. ఇప్పటి వరకు జాతీయ స్థాయిలో పాల్గొన్న మారథాన్లు, అవార్డుల వివరాలు సీఎంకు వివరించారు. ప్రభుత్వం ద్వారా సాయం అందిస్తానని సీఎం తనకు హామీ ఇచ్చారని అబ్దుల్లా సంతోషం వ్యక్తం చేశారు.

రాత్రి వేళ.. కనపడదే

ప్రమాదభరితంగా ఉన్న గుంత

కర్నూలు- గుంటూరు జాతీయ రహదారి మార్గంలో కిష్టాపురం సమీపంలో నడికూడి- శ్రీకాళహస్తి రైల్వే మార్గంలో నిర్మించిన పై వంతెన కింద భాగంలో ఇరు వైపులా మోకాలు లోతు గుంతలు ఏర్పడి ప్రమాదభరితంగా ఉన్నాయి. దీంతో రాత్రివేళ ఎదురుగా వచ్చే వాహనాల వెలుతురులో గుంతలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. **-కిష్టాపురం (శావల్యాపురం), న్యూస్‌టుడే**

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? కొచ్చెర్ల బీసీ కాలనీలో వీధి దీపాలు వెలగక రాత్రివేళ అంధకారం నెలకొంది. కాలనీవాసులకు ఇబ్బందిగా మారింది.

-నలబోతుల వెంకటేష్, కాలనీవాసి, -ఈపూరు, న్యూస్‌టుడే

✔ కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సర్పంచి దృష్టికి తెచ్చాను. రెండు, మూడు రోజుల్లో ఏర్పాటు చేస్తాం.

-తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శి

స్పందనకు వందనం

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట) : నరసరావుపేట పట్టణం ప్రకాష్‌నగర్, బాలయ్య నగర్, ఇస్లాంపేటలో వీధి దీపాలు వెలగడం లేదని 'ఈనాడు'లో 25, 26న 'మేమున్నాం.. మీకు తోడుగా'లో సమస్యలు ప్రచురితం కాగా వీధి దీపాల నిర్వహణాధికారి శేఖర్ స్పందించి.. వీధి దీపాలు అమర్చారు.

నిలిచిన వాణిజ్య సముదాయం నిర్మాణం

★ ఆదాయం కోల్పోతున్న పురపాలక సంఘం
★ చర్చలతో సమస్య పరిష్కారం

వినుకొండ, న్యూస్‌టుడే

సగం నిర్మాణంలో ఆగిన వాణిజ్య సముదాయం

ఆర్టీసీ బస్టాండ్ రోడ్డులో సుమారు రూ.కోటితో నిర్మించ తలపెట్టిన వాణిజ్య సముదాయం పనులు మధ్యలో నిలిచాయి. ఏడాది క్రితం రహదారి అంచున 16 దుకాణాలతో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణం మొదలు పెట్టారు. అప్పటి వరకు అక్కడ ఉన్న ఆక్రమణలు తొలగించి పక్కా నిర్మాణం చేపట్టారు. శ్లాబ్ పూర్తి చేసి గోడలకు ప్లాస్టింగ్ చేసి షట్టర్లు ఏర్పాటు చేసే దశలో పనులు ఆపేశారు. దీంతో పురపాలక సంఘం నెలకు రూ.లక్ష ఆదాయం కోల్పోవడంతో పాటు పనులు చేసిన గుత్తేదారుకు సుమారు రూ.70 లక్షల బిల్లు పెండింగ్ పడింది. పట్టణానికి చెందిన ఇద్దరు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ వేయడంతో నిర్మాణం నిలిపివేశారు. కంప చెట్లు పెరిగి అపరిశుభ్రతగా మారగా ఇటీవల కొంత శుభ్రం చేశారు.

సమస్య ఇది?

చాలా ఏళ్ల క్రితం పాఠశాల ఏర్పాటుకు సదావర్తి ఆర్యవైశ్య సంఘం సుమారు ఆరు ఎకరాలు భూమి జిల్లా పరిషత్‌కు దానంగా ఇచ్చారు. అందులో బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు మరో రెండు ప్రాథమిక పాఠశాలలు నడుస్తున్నాయి. 2006లో అందులో 50 సెంట్లు మంచినీటి ట్యాంకులతో పాటు రెండు సామాజిక కేంద్ర భవనాల నిర్మాణానికి పురపాలక సంఘానికి బదలాయించారు. ఇందులో కారంపూడి రోడ్డుకు అంచున ఖాళీ స్థలం ఆక్రమణలకు గురి కాకుండా వాణిజ్య సముదాయం నిర్మాణం చేపట్టారు. దాన్ని వ్యతిరేకిస్తూ సదావర్తి సంఘంలో ఇద్దరు సభ్యులు న్యాయస్థానం తలుపుతట్టారు.

శ్రద్ధ పెడితే తొలగనున్న ఇబ్బంది

గతంలో ఇదే సమస్య రాగా అప్పటి ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు జోక్యం చేసుకొని సదావర్తి సంఘానికి సురేష్‌మహల్ రోడ్డు వైపు 20 సెంట్లు స్థలం ఇప్పించి రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయించగా మొదట కోర్టులో వేసిన వ్యాజ్యం ఉపసంహరించుకున్నారు. తదుపరి వాణిజ్య దుకాణాల సముదాయం నిర్మాణం మొదలు పెట్టిన తర్వాత రెండోసారి ఇలాంటిదే పునరావృతం కావడంతో బ్రేక్‌లు పడ్డాయి. కూటమి ప్రభుత్వంలో గెలిచిన శాసనసభ్యుడు జీవీ ఆంజనేయులు జోక్యం చేసుకొని సమస్య పరిష్కరిస్తే ఏటా పురపాలక సంఘానికి అద్దెల రూపంలో రూ.లక్షల ఆదాయం రావడంతో పాటు ప్రధాన రహదారి మార్గంలో వాణిజ్య సముదాయం వసతి కల్పించిన వారవుతారు. ఆర్టీసీ బస్టాండు పక్కన నిర్మించిన షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణ సమయంలో స్థలదాత వారసులు పురపాలక సంఘంపై కోర్టులో పిటిషన్ వేయగా ఐదేళ్లు నిర్మాణం నిలిచింది. తర్వాత ఇరువర్గాలు రాజీపడగా పనులు పూర్తయ్యాయి. ఇప్పుడు అందులో దుకాణాలు నడుపుతూ అద్దెల రూపంలో పురపాలక సంఘానికి ఆదాయం సమకూరుతోంది. ఇప్పుడు ఇది కూడా చర్చల ద్వారా పరిష్కరించాలని పలువురు సూచిస్తున్నారు.

విద్యార్థులకు చేయూత

రొంపిచర్ల, న్యూస్‌టుడే: రొంపిచర్ల మండలం సంతగుడిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు నెలలుగా నీటి శుద్ధి కేంద్రం చెడిపోయి మూత పడింది. పాఠశాల హెచ్‌ఎం పూర్వ విద్యార్థుల సంఘం దృష్టికి దీన్ని తీసుకెళ్లారు. దాత కేంద్రం మరమ్మతులకు నిధులు సమకూర్చారు. దీంతో 280 మంది విద్యార్థులకు తాగునీటి సమస్య తీరింది. పూర్వ విద్యార్థి, పిడుగురాళ్ల విజయ నర్సింగ్ హోం డాక్టర్ కోసూరు వెంకట సుబ్బారావు 2016లో కోసూరు వెంకటరత్నం ఛారిటబుల్ ట్రస్ట్ తరపున రూ.2.50 లక్షలతో ఏర్పాటు చేశారు. అది ఇటీవల మరమ్మతులకు గురి కాగా మళ్లీ రూ.15 వేలు సమకూర్చి కేంద్రం బాగు చేయించారు.

చోరీ జరిగిన బంగారు ఆభరణాలు స్వాధీనం

యడ్లపాడు, న్యూస్‌టుడే: యడ్లపాడులోని ఓ ఇంట్లో చోరీకి గురైన బంగారు ఆభరణాలను పోలీసులు రికవరీ చేశారు. యడ్లపాడు కాలనీలోని డేరంగుల దేవి గృహంలో గత జులై 23న నానుతాడు, రెండు ఉంగరాలు, చెవిదిద్దులు తదితర 40 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీ అయ్యాయి. పోలీసుల దర్యాప్తులో భాగంగా పలు పాత కేసుల్లో నిందితుడు రఘునాథం కిరణ్ చోరీ చేసినట్లు గుర్తించారు. నగలు సింగరాయకొండలోని కీర్తన ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టినట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై బాలకృష్ణ ఆదివారం తెలిపారు.

ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు

ACCIDENT PRONE AREA
PLEASE GO SLOW
తిమ్మాపురం వద్ద ఏర్పాటు చేసిన బోర్డు వద్ద సీఐ సుబ్బనాయుడు, ఎస్సై బాలకృష్ణ

యడ్లపాడు, న్యూస్‌టుడే: 16వ నంబరు జాతీయ రహదారిపై చిలకలూరిపేట నియోజకవర్గంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో ప్రమాదాల నివారణకు పోలీసులు చర్యలు తీసుకున్నారు. వాహన చోదకులను అప్రమత్తంగా చేసేలా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయించారు. యడ్లపాడు ఎస్ఎస్ఎల్ నూలు మిల్లు వద్ద, తిమ్మాపురం వద్ద బోర్డులు సోమవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో చిలకలూరిపేట గ్రామీణ సీఐ సుబ్బనాయుడు, యడ్లపాడు ఎస్సై బాలకృష్ణ పాల్గొన్నారు.

ఇలా తెరిచి ఉంచితే ఎలా?

మూత లేని మ్యాన్‌హోల్

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: పట్టణంలో పలు ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్‌పై మూతలు లేక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కొన్నింటిపై సగానికి విరిగిన మూతలు, మరికొన్ని లోపలికి చొచ్చుకొని దర్శనమిస్తున్నాయి. దీంతో వాహనదారులు వీటిపై ప్రయాణం చేసినపుడు వాహనాలు దెబ్బతినడంతో పాటు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రకాష్‌నగర్‌లో సెయింట్స్ ఆన్స్ పాఠశాల వెనుక భాగం కల్వర్టుపై మ్యాన్‌హోల్ మూత లేక రాత్రిళ్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రకాష్‌నగర్‌లో తపాలా కార్యాలయం సమీపంలో ఓ మ్యాన్‌హోల్‌పై సగం మూత విరిగి ప్రమాదానికి నెలవుగా మారింది. రామిరెడ్డిపేటలో మ్యాన్‌హోల్ మూత కాలువ లోపలికి కుంగింది. మున్సిపల్ అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా మూతలు ఏర్పాటు చేయాలని పురవాసులు కోరుతున్నారు.

గతుకుల మార్గంలో.. అగచాట్ల ప్రయాణం

గోతులతో గణపవరం- వేలూరు రోడ్డు

కాపూరు- వేలూరు మార్గంలోని గణపవరం వద్ద రహదారి వర్షాలకు దెబ్బతిని గోతులమయంగా మారింది. ఇటు వైపు వాహనాలు, ప్రయాణికులు రాకపోకలు కష్టమయ్యాయి. నూనె పరిశ్రమల కార్మికులు, చవిటిపాలెం, వేలూరు రోడ్డులోని నివాసితులు నిత్యం అగచాట్లు పడుతున్నారు. దీనికి మరమ్మతులు చేయించాలని ర.భ. శాఖ అధికారులను ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గణపవరం (నాదెండ్ల)**

జిల్లాస్థాయి క్రీడా పోటీల జట్ల ఎంపిక

బాక్సింగ్ పోటీలకు ఎంపికైన బాక్సింగ్ క్రీడాకారులు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ఏఎంజీ పాఠశాలలో ఉమ్మడి గుంటూరు జిల్లాస్థాయి బాస్కెట్‌బాల్, బాక్సింగ్ జిల్లా జట్ల ఎంపిక పోటీలు నిర్వహించారు. పల్నాడు జిల్లా స్కూల్‌గేమ్స్ కార్యదర్శి సురేష్‌కుమార్, ఉమ్మడి గుంటూరు జిల్లా అండర్ -19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి నరసింహారావు పర్యవేక్షణలో వీటిని చేపట్టారు. జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారుల వివరాలు ఆదివారం వెల్లడించారు. బాక్సింగ్ పోటీలో 14 ఏళ్ల బాలుర విభాగంలో 11 మందిని, అండర్ -17 బాలుర విభాగంలో 13 మంది, బాలికల విభాగంలో 15 మంది, అండర్- 19 విభాగంలో బాలురు 11, బాలికలు 12 మందిని ఎంపిక చేశారు. వీరితో పాటు బాస్కెట్ బాల్ జిల్లా జట్టుకు అండర్- 14 విభాగంలో బాలురు 12 మందిని, అండర్ -17 బాలుర విభాగంలో 12 మందిని, అండర్- 19 విభాగంలో బాలురు, బాలికల విభాగంలో 12 మంది వంతున ఎంపిక చేశారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను ఏఎంజీ డైరెక్టర్ అరుణ్‌కుమార్ మహంతి, హెచ్‌ఎం కృపాదానం, బాపట్ల జిల్లా స్పోర్ట్స్ అథారిటీ బాక్సింగ్ కోచ్ విశ్వనాథ్, పల్నాడు జిల్లా పీఈటీ అసోసియేషన్ అధ్యక్షుడు ఖాదర్ మస్తాన్, ఏఎంజీ వ్యాయామోపాధ్యాయుడు రాజు, రాజేష్, సీనియర్ వ్యాయామోపాధ్యాయులు సాంబశివరావు, సరళ అభినందించారు.

రెండేళ్లుగా నిరుపయోగమే

రైతు భరోసా కేంద్ర భవనం

మండలంలోని ఐనవోలులో వైకాపా ప్రభుత్వ కాలంలో నిర్మించిన రైతు భరోసా కేంద్ర భవనం నిరుపయోగంగా మారింది. రూ.22 లక్షలతో పనులు చేసిన ఈ భవనం నేటికీ అందుబాటులోకి రాలేదు. గుత్తేదారు విద్యుత్తు సౌకర్యం కల్పించక ఉపయోగంలోకి రాలేదు. పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించిన తర్వాతే భవనాన్ని ఆ శాఖకు అప్పగించాల్సి ఉండగా విద్యుత్తు సౌకర్యం కల్పించకుండా వదిలేశారు. ఫలితంగా గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ అధికారులు, సిబ్బంది తెలిపారు. ఇప్పటికైనా భవనంలో సేవలు ప్రారంభించాలని వారు కోరుతున్నారు. **-నూజండ్ల, న్యూస్‌టుడే**

ఉత్సాహంగా.. ఉల్లాసంగా

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తదితరులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే : స్థానిక జేఎన్‌టీయూ కళాశాలలో స్వాగత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సీహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉత్సవాలు విద్యార్థుల మధ్య స్నేహభావాన్ని పెంపొందిస్తాయని, సీనియర్ విద్యార్థుల అనుభవాలు జూనియర్లకు ఉపయోగపడతాయని చెప్పారు. క్రీడాంశాల పోటీల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సమన్వయకర్త జీపీరాజు, విమల్‌కుమార్, గంగాధర్, ఫణిసుష్మ, సురేంద్ర పాల్గొన్నారు.

ఆచారాలను కించపరిస్తే పతనం తప్పదు

దీక్షలో పాల్గొన్న భక్తులు

వినుకొండ, న్యూస్‌టుడే : తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో కలత చెందిన భక్తులు ఆదివారం కొత్తపేటలోని పట్టాభి రామస్వామి ఆలయంలో విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) ఆధ్వర్యంలో దీక్ష చేశారు. పట్టణ పురోహితుడు డాక్టర్ యడవల్లి శ్రీనివాసశర్మ వారితో గోవింద నామాలు, ప్రాయశ్చిత మంత్రాన్ని 108 సార్లు పఠింపజేశారు. అనంతరం వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు భాగవతుల రవికుమార్ మాట్లాడుతూ హైందవ ధర్మ ఆచారాలను, భక్తుల మనోభావాలు కించపరిచే వారి పతనం తప్పదని హెచ్చరించారు. తిరుమల లడ్డూ కల్తీపై నిగ్గు తేల్చి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వీహెచ్‌పీ నాయకులు కొలిశెట్టి సుబ్బారావు, నాగ పవన్ కుమార్, సాంబశివరావు, గంటారావు, నాగాచారి తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడి తగ్గించుకో.. హృదయం పదిలంగా ఉంచుకో..

WALK FOR THE HEART
2K WALK
2 కే నడకలో పాల్గొన్న పట్టణ పౌరులు

వినుకొండ, న్యూస్‌టుడే : ప్రతిరోజు నడకతో పాటు యోగా, ధ్యానం చేసి గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని ప్రముఖ గుండె వైద్యుడు గార్లపాటి శ్రీకాంత్ తెలిపారు. చెడు అవాట్లకు దూరంగా ఉంటూ ఒత్తిడి తగ్గించుకుంటే గుండెపోటు ముప్పు నుంచి బయటపడవచ్చని సూచించారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఆదివారం దత్తా ఆసుపత్రి ఆధ్వర్యంలో 2 కే నడక నిర్వహించారు. విద్యార్థులు, వైద్యులు, పట్టణ పౌరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం శారదాంబ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడారు. డాక్టర్ గార్లపాటి జ్ఞానేశ్వరి మాట్లాడుతూ ఇటీవల యువత సైతం గుండె సంబంధించిన ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్నారని, అశ్రద్ధ చేయకుండా వైద్య సలహాలు తీసుకోవాలని సూచించారు. సదస్సులో వైద్య నిపుణులు పూర్ణిమ, అన్నా మణికంఠ సురేష్, ఎల్ఎన్ రావు, ఆనందకుమార్, ప్రసన్న తదితరులు పాల్గొని సూచనలు చేశారు.

నేడు సొసైటీ సాధారణ సర్వసభ్య సమావేశం

యడ్లపాడు, న్యూస్‌టుడే : యడ్లపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ సాధారణ సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించనున్నట్లు సంఘ సీఈవో శ్రీనివాసరావు తెలిపారు. సభ్యులు హాజరు కావాలని కోరారు.

తిరుపతమ్మ దేవాలయంలో దేవీ నవరాత్రులు

శావల్యాపురం : మండలంలోని పోట్లూరు శివారు కిష్టాపురం సమీపంలోని గంటావారిపాలెం ఏబీసీ కాలువ వద్ద ఉన్న శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి దేవాలయంలో అక్టోబరు 3 నుంచి 12 వరకు దేవీ నవరాత్రులు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

సామూహిక యజ్ఞోపవీత ధారణ


సామూహిక యజ్ఞోపవీత ధారణ చేయిస్తున్న శ్రీనివాసశర్మ

వినుకొండ, న్యూస్‌టుడే : మహాలయ పక్షాల సందర్భంగా సామూహిక పితృతర్పణ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక గుంటి ఆంజనేయస్వామి ఆలయం పక్కనున్న నూతన అపరకర్మల భవనంలో ఆదివారం పలువురు పాల్గొని సంప్రదాయ పద్ధతిలో పెద్దలకు తర్పణాలు వదిలారు. ముందుగా నూతన యజ్ఞోపవీత ధారణ చేశారు. పౌరోహితుడు డాక్టర్ యడవల్లి శ్రీనివాసశర్మ మాట్లాడుతూ ఆయా కార్యక్రమాల వల్ల పితృ దేవతల ఆశీస్సులు లభిస్తాయని చెప్పారు. గుంటి ఆంజనేయస్వామి గుడి ఛైర్మన్ చుండూరి శ్రీమన్నారాయణ, ఆర్య వైశ్య సంఘం కోశాధికారి కన్నెగండ్ల అనంత కోటేశ్వరరావు, విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్, నాగపవన్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలు నిషేధించిన చాట్రగడ్డపాడు

గోడ పత్రికలు ఆవిష్కరిస్తున్న నేతలు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే : ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వ్యర్థాలను తిరిగి వినియోగించడం నేరమని.. అలాంటి వారిపై చర్యలు తప్పవని సర్పంచి నక్కా మూర్తిరెడ్డి అన్నారు. చాట్రగడ్డపాడులో ప్లాస్టిక్ వ్యర్థాలపై అవగాహన కల్పించారు. ఇక నుంచి గ్రామంలో మూడు సూత్రాలను అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఒకటి.. ఒకసారి వాడిన ప్లాస్టిక్ నిషేధం, రెండోది.. స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 విజన్, మూడోది.. 100 రోజుల పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కలిగించనున్నట్లు వివరించారు. గ్రామంలోని ప్రతి దుకాణం ముందు ప్లాస్టిక్ నిషేధం బోర్డులు ఏర్పాటు చేయాలని కార్యదర్శికి సూచించారు. గోడ పత్రికలు ఆవిష్కరించారు. పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి, నక్కా బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకం హానికరం



ప్రదర్శనలో అధికారులు సిబ్బంది

నూజండ్ల, న్యూస్‌టుడే : ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి హానికరమని ఈవోపీఆర్డీ రవికుమార్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం నూజండ్లలో ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రదర్శన చేసి.. ప్లాస్టిక్ వాడకంతో అనర్థాల తెలియజేస్తూ నినాదాలు చేశారు. స్వచ్ఛభారత్ మండల సమన్వయకర్త కంచర్ల సుబ్బరామయ్య, సర్పంచి వెంకటస్వామి, కార్యదర్శి మాల్యాద్రి, వీఆర్వో కరిముల్లా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విన్యాసమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

రీసర్వేలో అవకతవకలపై చర్యలు తీసుకోవాలి

వినుకొండ, న్యూస్‌టుడే : రీసర్వేలో కేటాయించిన ఎల్పీ నంబర్లు రద్దు చేసి పాత రెవెన్యూ రికార్డుల ప్రకారం భూముల లావాదేవీలు నిర్వహించాలని వివిధ ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. రీసర్వే సందర్భంగా నాటి వినుకొండ తహసీల్దార్‌తో పాటు విఠంరాజుపల్లె రెవెన్యూ సిబ్బంది అవకతవకలకు పాల్పడ్డారని, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవినీతి నిరోధక శాఖ అధికారుల పరిశీలనకు రికార్డులు అప్పగించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ సురేష్‌నాయక్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులును కలిసి వినతి పత్రం అందజేశారు. పీడీఎం రాష్ట్ర నాయకులు వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు, జిల్లా కార్యదర్శి రామకృష్ణ, పౌర హక్కుల సంఘ జిల్లా సహాయ కార్యదర్శి పేరయ్య, ఏపీ రజక సంఘ నాయకులు సురభి వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రోగులకు ఉచిత వైద్య సేవలు



శిబిరంలో అవగాహన కల్పిస్తున్న వైద్యులు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : నరసరావుపేటకు చెందిన తేజ నర్సింగ్ హోమ్ ఎం.డి. డాక్టర్ బొట్ల రఘుప్రసాద్ ఆధ్వర్యంలో ఆయన స్వగ్రామమైన మండలంలోని గోపాళంవారిపాలెం గ్రామంలో ఆదివారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. రఘుప్రసాద్, పార్వతి, రంగతేజ, శ్రావణి 450 మందిని పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు.

ఘనంగా సీఎస్ఐ సంస్థ వార్షికోత్సవం

రొంపిచర్ల, న్యూస్‌టుడే : రొంపిచర్లలోని సుబ్బారెడ్డి కాలనీ సీఎస్ఐ చర్చిలో ఆదివారం సీఎస్ఐ సంస్థ 78వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ సత్యంబాబు, కాలనీ పెద్దలు కలిసి కేకు కోశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థన చేశారు. సీఎస్ఐ సంస్థ చేపట్టిన అభివృద్ధిని వివరించారు. అన్నదానం నిర్వహించారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

యడ్లపాడు, న్యూస్‌టుడే : మండలంలోని వంకాయలపాడు బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులు ఇటీవల ప్రహరీ దూకి పారిపోయిన ఘటనకు సంబంధించి బాధ్యులైన ప్రిన్సిపల్, ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కన్వీనర్ బి.శ్రీనూనాయక్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి ఘటనకు కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పిన అధికారులు నేటికీ తీసుకోలేదని విమర్శించారు. చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

దోమల నివారణకు ఫాగింగ్


ఫాగింగ్ చేస్తున్న సిబ్బంది

రొంపిచర్ల, న్యూస్‌టుడే : దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించినట్లు ఉప సర్పంచి అంజనారెడ్డి తెలిపారు. మండలంలోని సంతగుడిపాడులో ఆదివారం రాత్రి దోమల నివారణకు పంచాయతీ సిబ్బంది ఫాగింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పరిసరాలు పరిశుభ్రం చేయటం, దోమల నివారణకు చర్యలు చేపట్టామని చెప్పారు. ప్రజలు సహకరించాలని కోరారు.

లోపలికి ఎలా వెళ్లాలి?

బస్టాండ్ ఎదుట రోడ్డుపై అడ్డుగా నిలిపిన ఆటోలు

జిల్లా కేంద్రమైన నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్య ఎదురవుతోంది. బస్సులు, ప్రయాణికులు బస్టాండ్ లోపలికి రాకపోకలు సాగించకుండా ఆటోలు అడ్డదిడ్డంగా నిలుపుతున్నారు. దీంతో పాటు పండ్ల దుకాణాలు నడిరోడ్డు వరకు ఏర్పాటు చేశారు. ఇక్కడ ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ స్తంభించి ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. సమస్య పరిష్కరించాలని అధికారులను కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, నరసరావుపేట టౌన్

ఆణిముత్యాలకు సత్కారం

కపలవాయిని సత్కరిస్తున్న నిర్వాహకులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే : శ్రీకాశీ అన్నపూర్ణ ఆర్య వైశ్య వృద్ధాశ్రమం, నిత్యాన్నసత్రం తిరుపతిలో ఆదివారం దాతలను సత్కరించింది. రూ.10 లక్షలకు పైగా విరాళం అందించిన వారిని ఆణిముత్యాల పేరిట సత్కరించారు. నరసరావుపేటకు చెందిన ఏపీ బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కపలవాయి విజయ్‌కుమార్ ఈ సత్కారం అందుకున్నారు. ఈ సంస్థ తిరుపతి, వారణాసి, షిర్డీ, హరిద్వార్, హైదరాబాద్, శ్రీశైలంలో సత్రాలు నిర్మించనుంది.

నియంత్రిక ఉంది.. జర భద్రం

ముళ్ల పొదల మధ్య నియంత్రిక

శావల్యాపురం బొడ్రాయి కూడలికి అతి సమీపంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న విద్యుత్తు నియంత్రికను ముళ్లపొదలు, పిచ్చి మొక్కలు కప్పేయగా ప్రమాదకరంగా మారింది. దీనికి ఎదురుగా నివాసాలు ఉండటంతో చిన్నారులు ఆరు బయట ఆడుకునే సమయంలో భయాందోళనకు గురవుతున్నారు. దీని చుట్టూ శుభ్రం చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

-శావల్యాపురం, న్యూస్‌టుడే

ఎక్సైజ్ నూతన సీఐగా విజయ్‌కుమార్

సత్తెనపల్లి: సత్తెనపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ నూతన సీఐగా పి.విజయ్‌కుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో గుంటూరు వన్‌టౌన్ ఎక్సైజ్ సీఐగా విధులు నిర్వహించి బదిలీపై సత్తెనపల్లి వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో జనవాణి

కాశిపాడు(పెదకూరపాడు), న్యూస్‌టుడే: గత ప్రభుత్వం ప్రజల విజ్ఞప్తులు పట్టించుకోలేదని జనసేన మండల అధ్యక్షుడు మల్లెల వెంకటచలపతిరావు అన్నారు. ఆదివారం కాశిపాడులో జనసేన ఆధ్వర్యంలో జనవాణి నిర్వహించారు. మౌలిక వసతులు, పింఛన్లు, ఇంటి స్థలాలు, ఇంటి నిర్మాణాల కొరకు ప్రజల నుంచి అర్జీలు అందాయి. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కృషిచేస్తానని చలపతిరావు అన్నారు.

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

పోలీసులకు ఉచిత గుండె పరీక్షలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా స్థానిక అనన్య ఆసుపత్రి ఆధ్వర్యంలో పోలీసులకు ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. సత్తెనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బందికి ఉచితంగా గుండె పరీక్షలు చేశారు. శిబిరాన్ని డీఎస్పీ హనుమంతరావు ప్రారంభించారు. సీఐలు బ్రహ్మయ్య, శ్రీనివాసరావు, సురేష్, ఎస్సైలు, సిబ్బంది గుండె పరీక్షలు చేయించుకున్నారు. నిర్వాహకులు వైద్యులు నాగరాజారెడ్డి, జ్యోతిలను డీఎస్పీ సత్కరించారు.

పరీక్షలు చేయించుకుంటున్న డీఎస్పీ హనుమంతరావు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
మాచర్ల గ్రామీణ: 80085 73181 గురజాల: 80085 7 3176

? గ్రామంలో వీధికుక్కల సమస్య విపరీతంగా వుంది. పిల్లలపై దాడులుచేసి గాయపరుస్తున్నాయి.

-అనువాయమ్మ, మిట్టమీదపల్లె

✓ తొందర్లో వీధికుక్కల సమస్య పరిష్కరిస్తాం **-మాచర్లయ్య, పంచాయతీకార్యదర్శి, మిట్టమీదపల్లె, వెల్దుర్తి మండలం**

? కోతుల బెడద ఎక్కువగా ఉంది. గుంపులు,గుంపులుగా వచ్చి దాడులు చేస్తున్నాయి. **-గ్రామస్థులు, శిరిగిరిపాడు**

✓ అడవి దగ్గరగా ఉండటం వల్ల ఎన్నిసార్లు తరిమినా మళ్లీ గ్రామంలోకి వస్తున్నాయి. తొందర్లో మళ్లీ తరుముతాం

-మకట్‌లాల్,పంచాయతీ కార్యదర్శి,శిరిగిరిపాడు,

-న్యూస్‌టుడే, వెల్దుర్తి

మండల సమాఖ్య అధ్యక్షురాలిగా మహంకాళి

పెదకూరపాడు, న్యూస్‌టుడే: పెదకూరపాడు మండల సమాఖ్య అధ్యక్షురాలిగా అబ్బరాజుపాలేనికి చెందిన తెలుగు మహిళ రాయపాటి మహంకాళి నియమితులయ్యారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదేశానుసారం ఆదివారం పెదకూరపాడు మండల తెదేపా అధ్యక్షుడు అర్తిమళ్ల రమేష్, తెలుగు మహిళలు లీలావతి, పుష్పలతలు మహంకాళికి నియామక పత్రం అందించి శాలువాతో సత్కరించారు.

వసూళ్ల పర్వానికి అడ్డుకట్ట పడేనా?

పురపాలక సంఘంలో యథేచ్ఛగా అవినీతి

కొత్త కమిషనరుపైనే బాధ్యత

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే

పురపాలక సంఘం కార్యాలయం

లైమ్‌సిటీ పురపాలక సంఘ కార్యాలయంలో కొందరు ఉద్యోగులపై అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. ప్రధానంగా రెవెన్యూ, పారిశుధ్య, పట్టణ ప్రణాళిక విభాగాల్లో ఏ పని చేయాలన్నా కూడా ముడుపులు చెల్లించాల్సిందేనని, లేకుంటే చేయటం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కిందిస్థాయి సిబ్బంది కూడా డబ్బులిస్తేనే పనులు చేస్తారనే చర్చ ప్రజల్లో జరుగుతోంది. గత ప్రభుత్వంలో బదిలీపై ఇక్కడకు వచ్చిన ప్రధాన అధికారే అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆయన అవినీతికి పాల్పడితే మేం తక్కువ కాదని ఎవరి స్థాయిలో వారు వివిధ అవినీతికి పాల్పడుతున్నారు. కొత్త కమిషనర్ ఈనెల మొదటి వారంలో బాధ్యతలు చేపట్టి వెంటనే విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో విధుల నిర్వహణకు వెళ్లి ఈ వారమే వచ్చారు. ఆయన అవినీతిని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కార్మికులు చనిపోతే..

పారిశుధ్య విభాగంలో రోడ్లు ఊడ్చేవారు, కాల్వలు తీసే కార్మికులను డ్రైవర్లుగా నియమించటానికి ఒక్కొక్కరి దగ్గర రూ.25 వేలు వసూలు చేశారు. ఆ డబ్బులు ఇక్కడి నుంచి బదిలీ అయిన ప్రధాన అధికారి, పారిశుధ్య విభాగంలో పనిచేసే ఓ ఉద్యోగి వసూలు చేసినట్లు సమాచారం.. వీరిలో కొంతమంది కార్మికులు ప్రైవేట్ ఫైనాన్స్ దగ్గర అధిక వడ్డీకి డబ్బులు తెచ్చి వీరికి అందజేశారు. మొత్తం ఎనిమిది మంది నుంచి ఇలా వసూలు చేశారు. అయితే వీరిలో ఇద్దరి పేర్లు ఆన్‌లైన్‌లో తీసుకోకపోవటంతో ఆరుగురిని డ్రైవర్లుగా నియమించారు. వీరిలో ఇద్దరు అధికారుల ప్రైవేట్ కార్లకు ఆయిల్ పురపాలక సంఘం నుంచే ఎక్కడకు వెళ్లినా కొట్టిస్తారు. ఎవరైనా చనిపోతే వారికి ప్రభుత్వం నుంచి రావాల్సిన డబ్బులు ఇవ్వటానికి ఒక్కొక్కరి నుంచి రూ.25 వేలు వసూలు చేస్తున్నారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులను పనిలో పెట్టుకోవటానికి రూ.25 వేలు వసూలు చేశారు. ఏడాది క్రితం ఇంజనీరింగ్ విభాగంలో కార్మికుడు చనిపోయాడు. అతని కుటుంబ సభ్యులు డబ్బులు ఇవ్వలేదని కుటుంబానికి ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వలేదు. కొత్తగా కొంతమంది కార్మికులను తీసుకోగా వారి నుంచి రూ.40 వేలు వసూలు చేశారు. కార్యాలయంలో పనిచేసే ఓ పొరుగు సేవల ఉద్యోగినికి స్వీపరు జీతం ఇస్తున్నారు. ఈ ఉద్యోగికి రూ.12 వేలు వేతనం ఇవ్వాలి. కాని రూ.21 వేలు జీతం ఇచ్చి అందులో కొంత నెలా నెలా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

★ పట్టణంలోని కల్యాణ మండపాల వద్ద శుభకార్యాలు జరిగితే ప్లేట్లు, గ్లాసులు, మిగిలిన ఆహారం తీసుకెళ్లేందుకు ట్రాక్టర్లను ఏర్పాటు చేస్తారు. చలానా కట్టిన తరువాతే అక్కడ ట్రాక్టరు ఏర్పాటు చేయాలి. కానీ చలానాలు కట్టకుండా ట్రాక్టర్లు ఏర్పాటు చేసి ఆ డబ్బులు కూడా దిగి మింగినట్లు ఆరోపణలు ఉన్నాయి. కొంత మంది కార్మికులు పనికి రాకుండా హాజరు వేసి వారి నుంచి డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. కార్యాలయంలో పనిచేసే ఓ ఉద్యోగి దగ్గర పొరుగు సేవల ఉద్యోగి జీతాలు బిల్లులు చేసినందుకు ఏకంగా రూ.50 వేలు వసూలు చేశారు.

ఆర్థిక సాయం అందించాలని వినతి

వినుకొండ, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన పేద క్రీడాకారుడు షేక్ అబ్దుల్లా శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి అర్థిక సాయం అందించాలని అభ్యర్థించారు. రానున్న ఒలింపిక్ పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన శిక్షణ, సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశాడు. ఇప్పటి వరకు జాతీయ స్థాయిలో పాల్గొన్న మారథాన్లు, అవార్డుల వివరాలు సీఎంకు వివరించారు. ప్రభుత్వం ద్వారా సాయం అందిస్తానని సీఎం తనకు హామీ ఇచ్చారని అబ్దుల్లా సంతోషం వ్యక్తం చేశారు.

అథ్లెటిక్స్‌లో విద్యార్థినుల సత్తా

జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన ముప్పాళ్ల కేజీబీవీ విద్యార్థినులు

సత్తెనపల్లి, ముప్పాళ్ల: స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో సత్తెనపల్లి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు సత్తా చాటారు. అథ్లెటిక్స్‌లో దీపిక, మహాలక్ష్మి, అక్షయ, కల్పన, రాధ, షారోన్, వైష్ణవి, హేమలత, మాధవి రాణించారు. వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయిని మాధవీలత, వ్యాయామోపాధ్యాయినులు సునీత, గోవర్ధన, శాస్త్రి, ఉపాధ్యాయులు అభినందించారు. ముప్పాళ్ల కేజీబీవీ విద్యార్థినులు నియోజకవర్గస్థాయి పోటీల్లో రాణించి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అథ్లెటిక్స్‌లో సత్తాచాటి విద్యార్థినులు శ్రీలక్ష్మి, సోని, హవీల, సుస్మిత, ప్రణతి, కావ్యాబ్లెస్సీ, శ్రావణి, సాగరమాత, మరియరాణి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వాలీబాల్, బ్యాడ్మింటన్, చెస్ క్రీడల్లో పట్టణంలోని కిడ్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి జిల్లా పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రామకృష్ణ శాస్త్రి తెలిపారు. చెస్‌లో 17 ఏళ్లలోపులో చంద్రమహేష్, ఆనంద్, 14 ఏళ్లలోపులో తులసీరామ్, పవన్ సాయిరెడ్డి, ఈశ్వర్, రేవంత్, హారిక, 17 ఏళ్ల విభాగంలో బ్యాడ్మింటన్‌లో విజయ్‌చక్రవర్తి, యస్వంత్‌కు మార్‌లు ఎంపికైనట్లు వివరించారు.

ఉన్నది 75 త్యాళూరులో.. పేరేమో క్రోసూరుది

ఐసీడీఎస్‌లో పునర్వ్యవస్థీరణ వివాదం

75త్యాళ్లూరు ఐసీడీఎస్ కార్యాలయం

75త్యాళ్లూరు(పెదకూరపాడు), న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా ఏర్పాటయ్యాక ఒక్కో శాఖ తమ పరిధిని మార్చుకుంటూ జిల్లా యూనిట్‌గా కార్యక్రమాలు చేపట్టాలనే తలంపుతో గత వైకాపా సర్కారు ఐసీడీఎస్‌లో పునర్వ్యవస్థీకరణకు తీసుకున్న నిర్ణయాలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. 75త్యాళ్లూరు ప్రధాన రహదారిలోని పూర్వపు సమితి కార్యాలయ ఆవరణలో దాత గుత్తికొండ తిరుపతిరెడ్డి 75 త్యాళ్లూరు ఐసీడీఎస్ ప్రాజెక్టుకు 20సెంట్ల స్థలం కేటాయించారు. అందులో సమితి అధ్యక్షుడి కోసం నిర్మించిన పరిపాలనా భవనంలో 1998 నుంచి ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యకలాపాలు సాగిస్తోంది. క్రోసూరు, అచ్చంపేట, పెదకూరపాడు మండలాల్లో 277 అంగన్‌వాడీ కేంద్రాలకు సేవలందిస్తుంది.

పేరు మార్పు వివాదం

గత వైకాపా నాయకులు తమ ప్రాభల్యం కోసం అప్పటి ఎమ్మెల్యే నంబూరు శంకరరావుపై ఒత్తిడి తెచ్చి 75త్యాళ్లూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టును క్రోసూరు ఐసీడీఎస్‌గా పేరు మార్చి కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. దీంతో స్థానికులు ప్రాజెక్టు తరలించేందుకు వీల్లేదంటూ అప్పటి ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. ప్రాజెక్టు పేరును గతంలో మాదిరిగానే కొనసాగించాలని, మార్పు అనివార్యం అయితే నియోజకవర్గ కేంద్రం పెదకూరపాడులో ఏర్పాటు చేయాలని పలువురు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌ను, ప్రస్తుతం ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిగా పనిచేస్తున్న ఉమామహేశ్వరిని కలిసి కోరారు. కార్యాలయం తరలింపు జరకుండా చూడాలంటూ సామాజిక మాధ్యమాల ద్వారా గ్రామస్థులు ప్రజాప్రతినిధులను, అధికారులను వేడుకుంటున్నారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యక్ష కార్యాచరణ రూపొందించుకుని ప్రాజెక్టును క్రోసూరుకు తరలించకుండా అడ్డుకునేందుకు సిద్ధమవుతున్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : పట్టణంలోని దొప్పలపూడి దేవరత్నం భవనంలో శనివారం రాత్రి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పిడుగురాళ్ల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సత్కార కార్యక్రమం నిర్వహించారు. జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పట్టణంలోని జమున ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు టి.శ్రీనివాసరావు వచ్చింది. ఈసందర్భంగా టి.శ్రీనివాసరావును దుశ్శాలువతో సత్కరించారు. ఆయనతోపాటు వివిధ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు బి.వేణుగోపాలరావు, ఐ.సుబ్బారెడ్డి, సీహెచ్.శంకరనారాయణ, ప్రసాద్, సీహెచ్.వెంకటరెడ్డి, ఎన్.ఏడుకొండలరావు, కె.శేషాద్రి,వి.రాజునాయక్, ఎన్.జాహిదాబేగం, ఎస్.కె.మొహిద్దిన్, ఎం.మోహనకుమారి, పి.నాగలక్ష్మీ, అబ్దుల్ బషీర్, ఎన్.వెంకటేశ్వర్లు, ఆర్.రక్కునాయక్, ఎ.లూర్దుమేరి, జి.సరళకుమారి, జి.లక్ష్మారెడ్డి, ఎస్.కె.గౌస్‌బి, వి.వెంకటేశ్వరరావు, కె.కృష్ణవేణి, ఎస్.కె.సైదా, పి.పుల్లారావు, డి.సుజాత, కె.చంద్రారావులను దుశ్శాలువతో సత్కరించి పూలమాలలు వేశారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

అవగాహన కల్పిస్తున్న ఎస్సైలు శివనాగరాజు, పాపారావు

దాచేపల్లి న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సైలు శివనాగరాజు, పాపారావు తెలిపారు. మండలంలోని గామాలపాడులో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామస్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సైలు మాట్లాడుతూ అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈ మెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని, తద్వారా మీ సెల్‌ఫోన్‌లోని డేటా మెత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందన్నారు. ఎవరైనా బాధ్యులైతే 1930కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

కన్నీరు పెట్టిస్తున్న ఉల్లి

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: ఉల్లి ధరలు రోజురోజుకు పెరగుతుండటంతో వినియోగదారుల కంట నీరు పెట్టిస్తోంది. నెల రోజులుగా కిలో ఉల్లి రూ.60 దాటి ఉందని దాంతో కొనాలంటే భారంగా మారిందని కొనుగోలుదారులు వాపోతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఉల్లి పంట దెబ్బ తినడంతో ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. వాటి ధర తగ్గకపోవడంతో జాగ్రత్తగా వినియోగించుకుంటున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు.

బాబోయ్ కుక్కలు

వీధి కుక్కల స్వైర విహారంతో జనం గగ్గోలు పెడుతున్నారు. పదుల సంఖ్యలో గుంపుగా రోడ్లపై తిరుగుతూ జనంపై దాడి చేస్తున్నాయి. రాత్రి సమయాల్లో కుక్కలు వాహనాల వెంట పడటంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. బెల్లంకొండ ప్రధాన వీధిలోనూ విద్యార్థులు, చిన్నారుల వెంట పడుతున్నాయి. అధికారులు వాటిని పట్టించి, నివాసాలకు దూరంగా తరలించాలని ప్రజలు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే బెల్లంకొండ**

బెల్లంకొండలో కుక్కల గుంపు

పైకప్పు శిథిలం.. ఉద్యోగుల భయం



తహసీల్దారు కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరింది. పైకప్పు పెచ్చులు ఊడిపడుతున్నాయి. వర్షం వచ్చిందంటే కార్యాలయ సిబ్బంది భయం భయంగా విధులు నిర్వహించాల్సి వస్తోంది. రెవెన్యూ సమస్యలతో వచ్చే ప్రజలు కార్యాలయం లోపలికి వెళ్లాలంటేనే ఆలోచించాల్సిన పరిస్థితి. ఇటీవల పైకప్పు పెచ్చులు ఊడి ఇన్‌ఛార్జి తహసీల్దారు రాజశేఖర్‌నాయక్ కుర్చీ పక్కన పడ్డాయి. త్రుటిలో ప్రమాదం తప్పింది. భవనానికి మరమ్మతులు చేయించాలని సిబ్బంది కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, వెల్దుర్తి

చుట్టూ బురద.. నీళ్లు పట్టుకునేదెలా?

గురజాల పట్టణం పాత రైల్వే స్టేషన్ లైన్‌లోని తాగునీటి కుళాయి చుట్టూ మురుగు నీరు నిల్వ చేసి, దుర్వాసన వస్తోంది. నీరు పట్టుకునేందుకు ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు దోమలు వ్యాప్తి చెంది జనం వ్యాధుల బారిన పడుతున్నారు. - **న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ**



ఆదమరిస్తే ప్రమాదమే



దిమ్మెలు లేకుండా ఉన్న వాగు వంతెన

దాచేపల్లి నుంచి మాదినపాడు, సారంగపల్లి అగ్రహారం వేళ్లే దారిలో కౌజుల వాగు వంతెనకు సైడు దిమ్మెలు ఏర్పాటు చేయక ప్రమాదకరంగా మారింది. రాత్రి పూట ప్రయాణించే వారు కొంచెం ఆదమరిచినా వాగులో పడిపోయే ప్రమాదం ఉంది. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి దిమ్మెలు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే దాచేపల్లి

నాగార్జునకొండలో పర్యటకుల సందడి

లాంచీలో కొండకు వెళ్తున్న పర్యటకులు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: ప్రపంచ పర్యటక కేంద్రమైన నాగార్జునకొండకు ఆదివారం పర్యటకుల తాకిడి పెరిగింది. దీంతో స్థానిక లాంచీస్టేషన్ నుంచి నాగార్జునకొండకు వివిధ లాంచీలలో పర్యటకులు చేరుకున్నారు. నాగార్జునకొండ మ్యూజియంలోని బుద్ధుని ప్రతిమలు, రాతి పరికరాలు, మట్టికుండలు, బుద్ధుని తొమ్మిది అడుగుల పాలరాతి విగ్రహం, మహాస్తూపం, అశ్వమేధశాల, స్నానాల గట్టు, బోధివృక్షం వంటి ప్రదేశాలను తిలకించారు. అనంతరం 60 అడుగుల ఎత్తునుంచి జాలువారే ప్రకృతి అందాలకు నిలయమైన ఎత్తిపోతల జలపాతాన్ని వీక్షించారు. ఆదివారం లాంచీల ద్వారా రూ.42 వేలు ఆదాయం పర్యటక శాఖకు చేకూరినట్లు లాంచీస్టేషన్ అధికారులు తెలిపారు.

పందిరి సాగు.. లాభాలు బాగు

బెల్లంకొండ, న్యూస్‌టుడే :

తనకున్న తక్కువ పొలంలోనే వివిధ రకాల తీగజాతి పంటలను సాగు చేసి మంచి ఆదాయాన్ని ఆర్జిస్తున్నారు. బెల్లంకొండ మండలం నాగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన వట్టిగుంట మధసూధన్ రెడ్డి. 75 సెంట్లు పొలంలో 50 సెంట్లలో తీగజాతీ కూరగాయాలు పొట్లకాయ, బీర, సొర, కాకర, దొండ, చిక్కుడు లాంటి కూరగాయలు పండిస్తున్నారు. మిగిలిన 25 సెంట్లలో బెండ, గోంగూర, గోరుచిక్కుడు పంటలు వేస్తూ అధిక లాభాలు గడిస్తున్నారు. ప్రతి సంవత్సరం సాగుకు రూ.1.50 లక్షల వరకు ఖర్చువుతోందని, పెట్టుబడి పోగా 85 వేలకు పైగా నికర ఆదాయం వస్తోందని రైతు చెబుతున్నారు. ఒక సీజన్‌లో ఒక రకం కూరగాయలకు డిమాండ్ తక్కువ, మరో రకానికి డిమాండ్ ఎక్కువ ఉండడంతో ఇలా బహుళ పంటల వల్ల లాభసాటిగా ఉందన్నారు. గత ఎనిదిదేళ్లుగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నానని, రసాయన ఎరువుల వాడకుండా జీవామృతం మాత్రమే వినియోగిస్తున్నట్లు తెలిపారు. దీంతో ప్రకృతి వ్యవసాయ ద్వారా పండించిన కూరగాయలకు మంచి డిమాండ్ పలుకుతుందని, ప్రదాన రహదారి వెంట ఉండడంతో ప్రయాణికులు రోడ్డు వెంట వాహనాలు ఆపి కూరగాయలు తీసుకు వెళ్తున్నారని, మార్కెట్ రేటు కంటే అదనంగా చెల్లించి ఆరోగ్యవంతమైన కూరగాయలను ప్రజలు తీసుకువెళ్తున్నట్లు చెప్పారు. ప్రజలు కూడా పురుగు మదులు వాడని కూరగాయలపై మక్కువ చూపిస్తూ కోనుగోలు చేసుకుని వెళ్తున్నారని మధుసూధన్ రెడ్డి వివరించారు.

బహుళ రకాల కూరగాయలు

కోతకు సిద్ధంగా ఉన్న సొర, కాకర, బీర

కోట సుబ్బారావుకు నివాళి

నివాళులర్పిస్తున్న అసోసియేషన్ సభ్యులు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : పిడుగురాళ్ల పల్వరైజర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కోట సుబ్బారావు నాలుగురోజుల క్రితం ఆనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం పట్టణంలో ఉన్న పల్వరైజర్స్ అసోసియేషన్ సభ్యులు గుంటూరురోడ్డులోని స్టార్‌సెమ్ కార్మాగారంలో కోట సుబ్బారావు సంతాపసభ ఏర్పాటు చేసి నివాళి అర్పించారు.

వరద బాధితులకు సాయం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : విజయవాడ నగరంలోని సింగ్‌నగర్, రాజీవ్ నగర్ ప్రాంతాల్లో వరద ముంపునకు గురైన బాధిత కుటుంబాలకు స్థానిక హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిత్యావసర సరకులు, ఆహార పొట్లాలు, దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేశారు. హైదరాబాద్ ఎస్ఆర్‌జేడీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేమూరి రాధారాణి సహకారంతో వరద బాధితులను ఆదుకున్నట్లు హెల్ప్ ఫౌండేషన్ బాధ్యుడు కంచర్ల బుల్లిబాబు తెలిపారు.

రాష్ట్రంలో కల్లోలం సృష్టించేందుకు జగన్ యత్నం

సత్తెనపల్లి: రాష్ట్రంలో కల్లోలం సృష్టించడమే జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనగా ఉందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు విమర్శించారు. రఘురామ్ నగర్‌లోని ప్రజావేదికలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శాంతి భద్రతల సమస్య సృష్టించి రాష్ట్ర ప్రజలను అశాంతికి గురి చేయాలని జగన్ తరచూ ప్రయత్నిస్తున్నారన్నారు. డిక్లరేషన్‌పై సంతకం చేయడం ఇష్టం లేని జగన్ తిరుపతి పర్యటన రద్దు చేసుకుని చంద్రబాబు అడ్డంకులు సృష్టించారని నిందలు వేయడం అవివేకమని ఆయన విమర్శించారు.

అక్రమ మద్యం స్వాధీనం

మాచవరం, న్యూస్‌టుడే : మండలంలోని మోర్జంపాడుకు చెందిన ముంగి వెంకటేశ్వర్లు తెలంగాణ మద్యాన్ని విక్రయిస్తుండగా స్థానిక పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 40 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

సాగరమాత ఆలయంలో భక్తుల ప్రార్థనలు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: మాచర్ల మండలం విజయపురిసౌత్‌లోని పుణ్యక్షేత్రమైన సాగరమాత ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసెఫ్‌బాలసాగర్ ఆధ్వర్యంలో దివ్యబలిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నిర్వహించిన తేరు ప్రదక్షిణలో భక్తులు అధికంగా పాల్గొన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి.

ప్రదక్షిణలో పాల్గొన్న సాగరమాత భక్తుల

మొక్కలు నాటిన రైల్వే పోలీసులు

మొక్కనాటుతున్న ఆర్పీఎఫ్ సీఐ

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : పట్టణంలోని రైల్వే పోలీసు స్టేషన్ ఆవరణలో ఆర్పీఎఫ్ 40వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం మొక్కలు నాటారు. ఆర్పీఎఫ్ పట్టణ సీఐ కె.ఏడుకొండలు మొక్కలు నాటి, రైళ్లలో ప్రయాణికులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రైల్వే పోలీసులు పాల్గొన్నారు.

అవీ ఇవీ

వైద్య శిబిరానికి స్పందన

పాటిబండ్ల(పెదకూరపాడు), : మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పాటిబండ్ల గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో కాటూరి వైద్యశాల వైద్యులు పాల్గొని వివిధ వ్యాధులతో బాధపడుతున్న 260మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా అందించారు. పలువురు రక్తదానం చేశారు.

ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులను నియమించాలి

మాచర్ల (కారంపూడి), : ఆరోగ్య కేంద్రాల నిర్మాణాల పేరుతో రూ.కోట్లు స్వాహా చేసిన వైకాపా ప్రభుత్వం వాటిలో వైద్యులను నియమించకుండా పబ్బం గడిపిందని సీపీఐ ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. నూతన ప్రభుత్వంలోనైనా పట్టణంలో 3 ప్రాంతాల్లోని ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుల నియమించి వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

దుప్పట్ల పంపిణీ

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే : అల్లం రామిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు.

నేడు నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం

దాచేపల్లి న్యూస్‌టుడే: దాచేపల్లి నగర పంచాయతీ సాదారణ సమావేశం సోమవారం దాచేపల్లి సచివాలయం-1 నందు జరుగుతుందని కమిషనర్ అప్పారావు తెలిపారు. నగర పంచాయతీ చైర్ పర్సన్ కొప్పుల సుబ్బమ్మ అధ్యక్షత జరిగే కౌన్సిల్ సమావేశానికి సభ్యులు, అధికారులు హాజరు కావాలని ఆయన తెలిపారు

బస్సు సర్వీసు పునరుద్ధరించరూ

రాజుపాలెం, న్యూస్‌టుడే: సత్తెనపల్లి నుంచి బీరవల్లిపాయ, కొత్తూరు గ్రామాలకు బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని ఆయా గ్రామాల వాసులు కోరుతున్నారు. రహదారి గుంతలగా మారడంతో గతంలో ఉన్న సర్వీసును ఆర్టీసీ తొలగించింది. అప్పటి నుంచి ఆయా గ్రామాల ప్రజలు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తుండటంతో వారు అధిక ఛార్జీలను వసూలు చేస్తున్నారని వాపోతున్నారు. అధికారులు స్పందించి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని ఆయా గ్రామాల వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పంట నమోదుకు చివరి అవకాశం

రాజుపాలెం : సాగు చేసిన పైర్లను వ్యవసాయశాఖ పోర్టల్‌లో నమోదు చేయించుకునేందుకు సోమవారంతో గడువు ముగియనున్నట్లు వ్యవసాయాధికారి వెంకటనర్సయ్య తెలిపారు. రైతులు తమ ఆధార్, పాసుపుస్తక నకళ్లతో రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించాలని కోరారు.

(c) eenadu

RC.1574/2024-H5

O/o The Electoral Registration Officer, Krishna - Guntur Graduates'
Constituency & District Revenue Officer, Guntur.

ANNEXURE-A

PREPARATION OF ELECTORAL ROLLSFOR KRISHNA-GUNTUR GRADUATES' CONSTITUENCY OF ANDHRA PRDESH LEGISLATIVE COUNCIL

Notice under rule 31(3) of the Registration of Electors Rule,1960

(1) In pursuance of rule 31(3) of the Registration of Electors Rules, 1960 each of the Electoral Registration officers whose particulars appear in the FIRST SCHEDULE below calls upon every person entitled to be registered in the electoral roll of the constituency mentioned therein to send to, or deliver at, his office on or before the 6th November 2024 (Wednesday) at the latest an application in Form-18 appended to the Registration of Electors Rules, 1960 and reproduced in the second schedule below, for inclusion of his /her name.

(2) The application may also be sent to the Assistant Electoral Registration Officers/Designated Officers whose particulars are shown in the FIRST SCHEDULE below.

As the electoral rolls for the Graduates' Constituencies are required to be prepared afresh every time before an election, all persons whose names are included in the existing electoral rolls for these constituencies should also submit fresh applications in the prescribed form.

Qualifications:- Every person who is a citizen of India, is ordinarily resident in the constituency and for at least 3 years before 1st November 2024 (i.e. qualifying date) been either a Graduate of a University in the territory of India or in possession of an equivalent qualification is eligible to be included in the electoral roll. The list of the said equivalent qualifications is available with the officers mentioned in the First Schedule below as well as on the above website link "e-Registration-Council Constituency-Form-18". The period of three years shall be computed from the date on which the result of the qualifying degree examination was declared and published by the University or other authority concerned.

(3) The application in Form-18 (annexed at SECOND Schedule) must be duly supported by any one of the following forms of documentary evidence in all cases:-

(a) The degree, diploma (Inter+diploma 3 years course) or certificate in original granted by the University or Institution concerned or any copy thereof duly self attested and duly authenticated by any of the Additional Designated officers, who is of the rank of:- (a) Tahsildar; (b) Principals of the Govt. Degree Colleges/Inter Colleges; (c) Principals of the Govt. Girls Degree Colleges /Girls Inter Colleges; (d) Joint Block Development Officers of all Blocks (EO, PR&RD); (e) Executive Officers (Gazetted) (Panchayat Secretary-Gr.I) of Nagar Palikas /Panchayats; (f) All the Gazetted Officers of the District concerned (f) Notary Public (subject to verification); or

(b) A copy of an entry in the Government record or a certificate issued to a Graduate employee by the Gazetted Head of offices, in the prescribed format which is reproduced as THIRD SCHEDULE below, on the basis of entries in Government records in his custody or a copy entry in the record of the Statutory Body, corporation or public undertaking specifying the degree, diploma or certificate possessed by the claimant duly attested by the Head of the office concerned ;or

(c) An attested copy of the card of registration as registered Graduate issued by the University, a certified copy of the relevant entry in the list of registered Graduates' the Roll of Advocate, the register of Medical practitioners ,the register of Charted Accountants ,the register of Engineers maintained by Institute of Engineers etc ;or

(d) An affidavit by the claimant supported by a certificate from the Register of the University , or the Principal of a College affiliated to any University or from the Head of the Department of such College under whom he had studied.

(e) The mark sheet in original granted by the University or Institution concerned or any copy thereof duty self attested and duty authenticated by the Additional Designated Officer provided that there is clear indication there that claimant has passed the concerned examination.

(4) The eligible persons should apply for enrolment of their names in the prescribed From 18 along with supported documents listed in Para 3 above, as per the procedure given below:-

(a) In case where the applications are sent by post to the ERO/AERO /Designated Officer, the applicant has to enclose with his application, a copy of his degree/certificate/mark sheet duly self attested and duly authenticated by the Additional Designated Officer.

(b) In cases where the applicant directly submits his application in person before the Designation Officer duly appointed for the purpose, he will produce the original degree/certificate/mark sheet before the designated officer.

(5) Any application where the above procedure is not followed will be summarily rejected by the ERO as incomplete.

(6) Application in bulk (should not be more than 10 forms) whether submitted in person or by post, shall not be considered for inclusion by the ERO. However, the Head of the Institutions may forward the applications of all staff together. One member of a family may also submit the Form 18 of other members of the same family and may get the certificate verified by producing original certificates in respect of each member or submitting copies of supporting documents duly self attested by the applicant and duly authenticated by the Additional Designated Officer.

(7) It should be noted that any person who makes a statement or declaration in the application which is false and which he either knows or believes to be false, or does not believe to be true will be punishable under Section 31 of the Representation of People Act, 1950.

(8) Printed applications in Form-18 may be obtained from the Officers of ERO/AERO/Designated Officers. Manuscript, typewritten, Cyclostyled or privately printed forms or downloaded from the website will also be accepted.

FIRST SCHEDULE

Name of Constituency: KRISHNA- GUNTUR GRADUATES' CONSTITUENCY

Extent: Guntur, Palnadu, Bapatla (Part), Krishna, NTR & Eluru (Part) Districts

Sl. No	Particulars of the Election officers	Designation, Office Address	Contact Telephone Number	Extent of Jurisdiction
1	ERO	District Revenue Officer, Guntur, Collectorate, Guntur	9849904004	Krishna - Guntur Districts (Erstwhile)
2	AERO	Revenue Divisional Officer, Tiruvuru O/o Revenue Divisional Office, Tiruvuru	9989345777	Entire 69-Tiruvuru AC
3	AERO	Sub Collector/ Revenue Divisional Officer, Nuzvid O/o Revenue Divisional Office, Nuzvidu	9849903964	Entire Nuzvid Revenue Division
4	AERO	Executive Director, SC Services Coop. Society Ltd., Machilipatnam O/o.Executive Director, SC Services Coop. Society Ltd., Machilipatnam	9849905965	Entire71-Gannavaram AC
5	AERO	Revenue Divisional Officer, Gudivada O/o Revenue Divisional Office, Gudivada.	9849903963	Entire 72- Gudivada AC/Gudivada Division.
6	AERO	Vice Chairman, Machilipatnam Urban Development Authority (MUDA), Machilipatnam. O/o. Urban Development Authority (MUDA), Machilipatnam.	7013542585	Entire-74 Pedana AC
7	AERO	Revenue Divisional Officer, Bandar O/o Revenue Divisional Office Bandar, Collectorate Compound, Machilipatnam	9849903962	Entire Machilipa-75tnam A.C/Machilipatnamr Division
8	AERO	District Civil Supply Officer, Krishna District District Civil Supply Office, Krishna District	8008301464	Entire -76 Avanigadda AC
9	AERO	District BC Welfare & Empowerment Officer, Krishna District O/o District BC Welfare & Empowerment Officer, Krishna District,Collectorate Compund, Machilipatnam	9052852666	Entire-77Pammarru(SC) AC
10	AERO	Revenue Divisional Officer, Vuyyuru O/o. Revenue Divisional Officer, Vuyyuru	9908662957	Entire 78-Penamaluru AC-Vuyyuru Division
11	AERO	Forest Settlement Officer, Vijayawada O/o.The Forest Settelment, State Guest House Compoud, behind Swarajya Maidan,Vijayawada	9908664634	Entire 79- Vijayawada West AC
12	AERO	Commissioner, Municipal Corporation, Vijayawada O/o.Commissioner, Municipal Corporation, Vijayawada	7027444666	Entire -80 Vijayawada Central AC
13	AERO	Sub Collector, Vijayawada O/o.Sub Collector, Punnama thota,MG road, Vijayawada	9849903965	Entire -81 Vijayawada East AC
14	AERO	Chief Executive Officer, Zilla Parishad, Krishna, Machilipatnam O/o.Chief Executive Officer, Zilla Parishad, Krishna, Machilipatnam	9100084629	Entire-82 Mailavaram AC
15	AERO	Revenue Divisional Officer, Nangigama O/o.Revenue Divisional Officer, Nangigama	9154970459	Entire-83 Nandigama AC
16	AERO	Project Director, DRDA, NTR District O/o.Project Director, DRDA, Gollapudi Vijayawada Rural NTR District	7981344125	Entire-84 Jaggayapet AC
17	AERO	Deputy Collector, District Vigilance Cell-II, O/o. the District Manager, APSCSC Ltd., Guntur O/o. the District Manager, APSCSC Ltd., Guntur	9951787612	Entire Pedakurapadu AC
18	AERO	Spl. Deputy Collector, Koneru Ranga Rao Committee, Collector's office, Gutur Collector's office, Gutur	9121284916	Entire 86-Tadikonda (SC) AC
19	AERO	Special Deputy Collector & District Project Manager, Disaster Management, Guntur District Collector's office, Guntur	9154693514	Entire 87-Mangalagiri AC
20	AERO	Project Director, DRDA, Guntur O/o. DRDA, Guntur	9121008008	Entire 88-Ponnur AC
21	AERO	Chief Executive Offcer, Zilla Parishad, Guntur Zilla Parishad, Guntur	9849903355	Entire Vemuru AC
22	AERO	Spl. Collector, Dr. K.L.Rao Sagar (Pulichintala) Project, Palnadu, Narasaraopet O/o. Spl.Collector, Dr. K.L.Rao Sagar (Pulichintala) Project, Palnadu, Narasaraopet	9441328968	101-Macherla AC
23	AERO	Sub Collector, Tenali O/o. Sub Collector, Tenali	9849904008	Entire 91-Tenali AC
24	AERO	Revenue Divisional Officer, Bapatla O/o. Revenue Divisional Officer, Bapatla	8712655903	Entire Bapatla Revenue Division
25	AERO	Revenue Divisional Officer, Repalle O/o. Revenue Divisional Officer, Repalle	8712655890	Entire Repalle Revenue Division
26	AERO	Revenue Divisional Officer, Guntur O/o. Revenue Divisonal Officer, Guntur	9849904006	Entire Guntur Revenue Division
27	AERO	Addl. Commissioner, Guntur Municipal Corporation, Guntur O/o. the Addl.Commissioner, Guntur Municipal Corporation, Guntur	9849908396	94-Guntur West AC
28	AERO	Commissioner, Guntur Municipal Corporation, Guntur O/o.the Commissioner, Guntur Municipal Corporation, Guntur	9849908363	95-Guntur East AC
29	AERO	P.A. to Special Collector, O/o the Special Collector, Dr.K.L. Rao Sagar (Pulichintala) Project, Palnadu, Narasaraopet O/o the Special Collector, Dr.K.L. Rao Sagar (Pulichintala) Project, Palnadu, Narasaraopet	9652344669	96-Chilakaluripet AC
30	AERO	Revenue Divisional Officer, Narsaraoet O/o Revenue Divisional Oficer, Narsaraopet	9849150077	Entire Narsaraopet Revenue Division
31	AERO	Revenue Divisional Officer, Sattenapalli O/o Revenue Divisional Officer, Sattenapalli	9154959294	Entire Sattenapalli Revenue Division
32	AERO	Special Deputy Collector, O/o the Special Collector, Dr.K.L. Rao Sagar (Pulichintala) Project, Palnadu, Narasaraopet O/o the Special Collector, Dr.K.L. Rao Sagar (Pulichintala) Project, Palnadu, Narasaraopet	8500408235	99-Vinukonda AC
33	AERO	Revenue Divisional Officer, Gurajala O/o Revenue Divisional Officer, Gurajala	9849904015	Entire Gurajala Revenue Division
34	AERO	Tahsildar, Vissannapeta, NTR District O/o Tahsildar Office, Vissannapeta	9908664620	Entire Vissannapeta Mandal
35	AERO	Tahsildar, Gmpalagudem, NTR District O/o Tahsildar Office, Gampalagudem	9908664628	Entire Gampalagudem Mandal
36	AERO	Tahsildar, Tiruvuru, NTR District O/o Tahsildar Office, Tiruvuru	9849903970	Entire Tiruvuru Mandal
37	AERO	Tahsildar, A.Konduru, NTR Distrit O/o Tahsildar Office, A.Konduru	9908664627	Entire A.Konduru Mandal
38	AERO	Commissioner, Nagar Panchayat, Tiruvuru, NTR District O/o.Commissioner, Nagar Panchayat, Tiruvuru, NTR District	8331015272	Entire Tiruvuru Nagara Panchayat
